RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

17 వసంతంలోకి
17వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:61 | ఎడిటర్. బి. వెంకన్న | గురువారం,జూన్19,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## ఇదే ప్రజా పాలన అంటే ప్రతి కుటుంబానికి సన్నబియ్యం

- గొప్ప సంకల్పంతో రేవంత్ సర్కార్





**తెలంగాణ పత్రిక ప్రతినిధి**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేదల కడుపు నింపాలని ఒకే ఒక ఉద్దేశంతో ధనవంతుడే కాదు బడుగు బలహీన వర్గాల ప్రజలు కూడా కడుపునిండా సన్నబియ్యంతో తినాలని గొప్ప సంకల్పంతో పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోసారి రుజువు చేస్తూ పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేద ప్రజలను కలలో పెట్టుకుని చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ... గతంలో 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ఎన్నో బహిరంగ సభలలో పేదల గడుపు నింపడం కోసం ప్రతి కుటుంబానికి సన్నబియ్యం ఇస్తామన్నారు. ప్రతి బహిరంగ సభలో కానీ ఇయ్యలేకపోయారు.

మిగతా 2వ పేజిలో..

## ఉత్తరాంధ్ర ఎన్కౌంటర్లో గాజర్ల రవి మృతి

- రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం
- ఎన్కౌంటర్తో సొంతూరు వెలిశాలలో విషాదం




**వరంగల్,జూన్ 18 తెలంగాణ పత్రిక:** ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్కౌంటర్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్,

మిగతా 2వ పేజిలో..

## కేంద్రమంత్రి ఖట్టర్తో కిషన్ రెడ్డి భేటీ

- మెట్రో విస్తరణ తదితర అంశాలపై చర్చ




న్యూఢిల్లీ,జూన్18 : కేంద్ర పట్టణాభివృద్ధి

మిగతా 2వ పేజిలో..

## గోశాలల నిర్మాణం ఆలోచన అద్భుతం

- గో సంరక్షణకు కమిటీ వేసి...నన్ను మెంబర్ చేయండి
- సిఎం రేవంత్కు ఎమ్మెల్యే రాజాసింగ్ సూచన



**హైదరాబాద్, జూన్18 తెలంగాణ పత్రిక :** రాష్ట్ర ప్రభుత్వం కొత్త గోశాలలు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్రెడ్డికి భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో

## గోదావరి వృథా జలాలను వాడుకోవాల్సిందే

- ఆనాడు కెసిఆర్ అభిప్రాయం కూడా ఇదే
- బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు
- బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్రోకో
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**హైదరాబాద్, జూన్18 తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన8పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్

మిగతా 2వ పేజిలో..

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

- జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,జూన్ 18 :** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్లో జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్

మిగతా 2వ పేజిలో..

## ఫోన్ ట్యాపింగ్లో కొత్త విషయాలు

- 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు



**హైదరాబాద్,జూన్18 తెలంగాణ పత్రిక :** ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ

మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్లో గూగుల్ సేఫ్టీ సెంటర్

- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ రైజింగ్లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం



**హైదరాబాద్,జూన్ 18 తెలంగాణ పత్రిక :** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని

మిగతా 2వ పేజిలో..

## రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు

- బిఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
- వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ

**హైదరాబాద్,జూన్18 తెలంగాణ పత్రిక :** రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల

మిగతా 2వ పేజిలో..

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్, జూన్18 తెలంగాణ పత్రిక :** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని

మిగతా 2వ పేజిలో..

## ఇక ఫాస్టాగ్ పాస్లు రానున్నాయి

- 3వేల పాస్తో 200 ట్రిప్పులు ఫ్రీ
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన




**న్యూఢిల్లీ,జూన్ 18 తెలంగాణ పత్రిక :** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు

మిగతా 2వ పేజిలో..

# ప్రజా పాలన అంటే ఇది

**మొదటిపేజీ తరువాయి..** మాజీ సీఎం కేసీఆర్ రేషన్ బియ్యాన్ని పేద ప్రజల నోటికాడ నుండి లాక్కొని అక్రమ మార్గాల ద్వారా ఎగుమతి చేసుకొని లక్షలు దండుకుంటున్న దళారులు..? దళారుల ఆట కట్టించలేకపోయారు.. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొంత రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి చాలా బాగా ఆలోచించి యుహాత్మకంగా నిర్ణయంతో ఒక్క దెబ్బకు రెండు పిట్టల రేషన్ బియ్యం దళారులను పాతాళానికి తొక్కేస్తూ ఎలాంటి అపోహలకు తావు లేకుండా పేదోడి కంచం కాడికే సన్న బియ్యం పేదోడు పెద్దోడు అనే తేడా లేకుండా గొప్ప ఆలోచనతో పేదల కడుపు నింపి వారి కళ్ళలో ఆనందం నింపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ముందు ముందు పేదల కోసం మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను కడుపులో పెట్టుకొని చూసేది ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

**మొదటిపేజీ తరువాయి..** రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది.

# ఉత్తరాంధ్ర ఎన్‌కౌంటర్‌లో గాజర్ల రవి మృతి

**మొదటిపేజీ తరువాయి..** మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

## గోదావరి వృధా జలాలను వాడుకోవాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..** కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

**మొదటిపేజీ తరువాయి..** తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

**మొదటిపేజీ తరువాయి..** దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ

**మొదటిపేజీ తరువాయి..** శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు. ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## బనకచర్లతో వచ్చే నష్టమేమిటో

### ఉత్తమ్‌కు ఎంపి అర్వింద్ సూటిప్రశ్న

**హైదరాబాద్,జూన్ 18 :** బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయమేంటో చెప్పమంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సమాధానం లేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. డైవర్షన్ రాజకీయాల కోసం ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భాజపా భరోసా కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించాం. అనేక మంది దివ్యాంగులు వచ్చి తమ సమస్యలు తెలిపారు. వారికి ఇచ్చిన హమీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతి ప్లలెలో కాంగ్రెస్ ఇమేజ్ భూస్థాపితం అయింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సగం కాంగ్రెస్.. సగం భారాస. కేసీఆర్ డైరెక్షన్‌లో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన చేస్తున్న పని పవర్ పాయింట్ ప్రజంటేషన్. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాటకాలాడుతున్నారు.

## గోశాలల నిర్మాణం ఆలోచన అద్భుతం

**మొదటిపేజీ తరువాయి..** చెప్పాలని కోరారు. 'మోడల్ గోశాలలు నిర్మించే నిర్ణయం చాలా మంచిదని అన్నారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేయండి. అందులో నన్ను కూడా సభ్యుడిగా నియమించండిని రాజాసింగ్ సిఎంకు సూచించారు. దేశంలోని ముఖ్యమంత్రులందరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని అడిగితే గుర్తుకు వచ్చే రెండో పేరు మీదేని అన్నారు. . మొదటి పేరు యోగి ఆదిత్యనాథ్, రెండో పేరు రేవంత్ రెడ్డి. ఇలాంటి పనులు చేస్తే మీకు దేశంలో మంచి గుర్తింపు వస్తుంది. తెలంగాణలో గోవధను నిషేధించాలి' అని రాజాసింగ్ కోరారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ తయారు చేయాలని, అందులో ఒక మెంబర్‌గా తనను కూడా ఉంచాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పనులన్నీ ముఖ్యమంత్రి చేస్తే భారత దేశంలో ఒక మంచి గుర్తింపు దొరుకుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తెలంగాణలో గోవుల సంరక్షణకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోవుల సంరక్షణకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించారు. గోవుల సంరక్షణ కోసం వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ కమిటీని కోరారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఈ కమిటీలో ఉన్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశుసంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలోని విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలన్నారు. వేములవాడలో కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలని సీఎం సూచించారు.

## రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు

**మొదటిపేజీ తరువాయి..** నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్దిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

**మొదటిపేజీ తరువాయి..** బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# నామ్ కె వాస్తు ఏ.సీ.బీ దాడులు పెరిగిపోతున్న లంచ గోండులు.




**తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూన్18**
తల్లాడ మండల ప్రజలను పీడిస్తున్న లంచం. కొన్ని ఆఫీసులు మరియు కార్యాలయాల్లో లంచం లేనిదే పని జరగడం లేదు . సామాన్య ప్రజలు తమకు సంబంధించిన ఏ విధమైన పని జరగాలన్న అధికారులు లంచం అడగడం జరుగుతుంది. అధికారుల బల్ల తడితేనే పనులు జరుగుతున్నాయని ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి పనికి సరసమైన ధర నిర్ణయించుకొని ఆ ధర చెల్లించిన వారికి ఎటువంటి రూల్ లేకుండానే పనులు జరుగుతున్నాయి. దీనిపై సిబ్బంది స్పందించగలరు.ఇదిలా ఉండగా కొందరు గిరి గిరి వ్యాపారులు ప్రజల అవసరాలకు అప్పు చేయడం సహజం ఇదే అలుసుగా తీసుకున్న కొందరు వారికి రూ 5 లేదా 10ల వడ్డీ కట్టి వారాల వారీగా నెలల వారీగా డబ్బులు తీసుకోవడం జరుగుతుంది దీనిపై అధికారులు స్పందించగలరు

# అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం

**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 18.**
పోతంగల్ మండలంలోని చేతన్ నగర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ దృపతి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఘనంగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఆట పాటలు నేర్పించారు. పిల్లల తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.కేంద్రంలోని నూతనంగా నమోదు చేసుకున్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పిల్లలకు విద్యాభ్యాసం చేయించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నపిల్లల కోసం గర్భిణీ స్త్రీల కోసం ,పిల్లల తల్లుల కోసం అంగన్వాడి సెంటర్ ద్వారా ఉత్తమ సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సారా తల్లులు జయ సంగీత గంగ సాగర్ శకుంతల తుల్జా బాయి రేఖ కిశోర బాలికలు ప్రత్యక్ష దీక్ష మమత రాజా బాయ్ లాలాబాయి గంగ సాగర్ మల్సభాయి గర్భవతి గంగామణి తదితరులు పాల్గొన్నారు.



# సిలింగ్ భూమి లోని అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు కోసం తహసీల్దార్ కి వినతి పత్రం



**రామడుగు (తెలంగాణ పత్రిక) జూన్ 18:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రం లోని దేశారాజు పల్లి గ్రామం లో ప్రభుత్వం చెప్పట్టిన భూ భారతి రెవెన్యూ సదాస్సు లో గ్రామం ప్రజలు 407/2 సర్వే నంబర్ లోని 71 గుంటల సీలింగ్ భూమి లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లను రద్దు చేయాలనీ ఎం. ఆర్.ఓ బండి రాజేశ్వరి కి వినతిపత్రం పత్రం ఇచ్చిన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ 1979 లో 407/2 సర్వే నంబర్ లోని 71 గుంటల సీలింగ్ భూమికి సిలింగ్ యాక్ట్ అమలు లో ఉంది. ఈ భూమి గ్రామంలోని నిరుపేద దళితులకి కేటాయించారు. కొంత మంది భూ అక్రమకార్కులు ఈ భూమిని పట్టా గా మార్చుకొని స్వేచ్ఛగా 50 పైగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.ఈ భూమికి సంబందించిన సిలింగ్ యాక్ట్ నోటీసులు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అందలేదు.ఇప్పటికైనా అధికారులు సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయానికి నోటీసులు అందించి 407/2 సర్వే నంబర్ లోని 71 గుంటల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు జరుగకుండా చూసుకోవాలని. అలాగే ఈ సిలింగ్ భూమి లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ని రద్దు చెయ్యాలి అని గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కోల రమేష్, మాజీ ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, దొబ్బల మధు, మాజీ ఇ.యం. సి. ఎల్కపల్లి లచ్చయ్య,అమెరిశెట్టి సుధాకర్, కంకణాల ఆనందం అడమా దామోదర్ రెడ్డి, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని పాఠశాలలను సీజ్ చేయాలి

**వేములవాడ పట్టణంలో మల్లారం చౌరస్తా లోని**

**పాఠశాలల పై ఎం ఈ ఓ కు ఫిర్యాదు చేసిన పోతు అనిల్.**



**వేములవాడ, జూన్,18, తెలంగాణ పత్రిక.**
బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ వేములవాడ పట్టణంలోని మల్లారం చౌరస్తా లోని కొన్ని పాఠశాలలు పర్మిషన్ లేకుండా నడుపుతున్నారు అని మండల విద్యా అధికారి బన్నజీ కి ఫిర్యాదు చేయడం జరిగిది. ఈసందర్భంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో మల్లారం చౌరస్తా లోని కొన్ని పాఠశాలలు పర్మిషన్ లేకున్నా విద్యార్థులని అడ్మిషన్ చేసుకొని వేయిలా ఫిజ్ లు వసూలు చేస్తున్న పాఠశాలల ను సీజ్ చేయాలిని అధిక ఫిజ్ లు వసూలు చేస్తూ బుక్స్ అమ్ముతూ విద్యా మాఫియా చేస్తున్నారుని. పర్మిషన్ లేకున్నా పాఠశాల పేరు తో బోర్డులు పెట్టి నడిపిస్తుంటే ఎంఈఓ కి కనిపిస్తలేదాని వేములవాడ పట్టణ నడిబొడ్డున కొన్ని పాఠశాలలు డిజిటల్. హై స్కూల్స్ అని పేరు పెట్టుకొను లక్షలు వసలు చేస్తున్నాయిని. విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల విద్యా అరహతలు పాఠశాలలో బోర్డులు పెట్టేలా ఎంఈఓ చర్యలు తసుకోవాలిని పట్టణంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాల సందర్శించి విద్యార్థులకు మౌలిక వసతులు లేని పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలిని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్, ఏం డీ ఫార్వెజ్, రాకేష్,శివ, లు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమం నది పరివాహక ప్రదేశాల వద్ద భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18:**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కందకుర్తి వద్ద గల త్రివేణి సంగమం నది పరివాహక ప్రదేశాలను భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించడం జరిగింది. వర్షా కాలము భారీ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిజామాబాదు, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలని నీటి పరివాహక ప్రాంతాల్లో మరియు నదులు, కాలువల ప్రాంతాలలో ప్రజలు వారి యొక్క మ్రొక్కులు తీర్చుకోవడానికి , మరియు స్నానాలు చేయడానికి వస్తుంటారు కావున, ప్రజల భద్రత నేపథ్యంలో అట్టి స్థలాలలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని ఏసీపీ లకు, సి.ఐ లకు,ఎస్.ఎచ్.ఓ లకు, ఎస్.ఐ లకు ఆదేశాలు జారిచేయడం జరిగింది. ఇందులో భాగంగా కందకుర్తీ వద్ద గల త్రివేణి సంగమం ఘాటుకు తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రజలు చాలా మంది వస్తూ ఉంటారు. త్రివేణి సంగమం నదిలో స్నానం చేయడానికి అని నీటి లోనికి లోపలికి వెళుతూ ఉంటారు. వారు అనుకోకుండా నది లోపలికి వెళ్ళిపోయిన అనంతరం వారికి ఈత రాకపోవడం వలన నదిలో మునిగి పోయే అవకాశం ఉంది.కావున ఇట్టి నది పరివాహ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్, రెంజల్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి ఇట్టి త్రివేణి సంగమం వద్ద గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని , ఘాట్ల వద్ద ప్రమాదాలు నివారణకు భారికేడ్లు, ప్రమాద గటికలను గుర్తించి ఆ ప్రాంతంలో అటు వైపు ఇటు వైపు త్రాడు తో కటీ వేయాలని, అట్టి త్రాడు దాటి ఎవరు ముందుకు వెళ్ళారాదని తెలిపే విధంగా ఏర్పాట్లు చేయాలనీ , ప్రమాద గటికల చిహ్నాంలు ఫ్లెక్సీ రూపంలో తయారు చేసి ఉంచాలని తెలియజేయడమైనది.ఈ సందర్భంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ ఇన్స్పెక్టర్ డి. విజయ్ బాబు, రెంజల్ ఎస్ ఐ కె. చంద్ర మోహన్ కలరు.

# మనో సంకల్పంతో అంగవైకల్యాన్ని జయించాలి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18:**
స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వికలాంగుల బడి బాట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వికలాంగుల బడి బాట కార్యక్రమంతో అంగవైకల్యం ఉన్న విద్యార్థులలో, తల్లితండ్రులలో మనో శక్తి పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్నేహ సొసైటీ వారిని అభినందించారు.శరీరానికి ఉన్న అంగవైకల్యాన్ని మనో సంకల్పంతో జయించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.విద్య ఒక్కటే విద్యార్థుల జీవితాలను తీర్చి దిదుతుందని అన్నారు విద్యతో పాటు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను సాధించిన సుధా చంద్రన్, లూయి బ్రెయిల్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు సదరం క్యాంపు ఏర్పాటు చేసి వారికీ సర్టిఫికెట్ అందేల చూస్తానని దాని ద్వారా దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు మరియు రాయితీల ప్రయోజనాలను పొందవచ్చు అని అన్నారు.ప్రభుత్వం నుండి, తన సొంత ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ సహాయాసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ చైర్మన్ సిద్దయ, ప్రిన్సిపల్ జోతి ,సీడీపీఓ సౌందర్యగారు, స్నేహ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వీరేషం,ల్ పీసీ చైర్మన్ బాబా గౌడ్ , వైస్ చైర్మన్ జీవన్ రావు, డాక్టర్ హుమేర బేగం,తదితరులు పాల్గొన్నారు.


# స్మశాన వాటికల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించండి.

**విఫలమైన గ్రామపంచాయతీ కార్యదర్శి యంత్రాంగం.**



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 18)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామపంచాయతీ పరిధిలో స్మశాన వాటిక పరిస్థితి పూర్తిగా అద్వాన స్థితిగా తయారయింది. పట్టించుకునే గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్తిగా విఫలమైనారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో భూమి లేని వారు చనిపోయిన సందర్భంలో వారిని ఖననం చేసే సదుద్దేశంతో స్మశాన వాటికను నిర్మాణం చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 18 నెలలు కావస్తున్నా కూడా గ్రామాలలో ఉన్న స్మశాన వాటికల మీద , అధికార యంత్రాంగం దృష్టి పెట్టడం లేదు. కొన్ని లక్షల రూపాయలతో నిర్మాణం చేసి భూమిలేనిపేద ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు వసతులు, పరిశుభ్ర%శీ%గా ఉంచవలసిన అధికార యంత్రాంగం ఈ మండలంలో పూర్తిగా విఫలమైనారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగం గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి కార్యదర్శుల మీద చర్యలు తీసుకొని స్మశాన వాటిక ల మీద వాటి పరిశుభ్రత మీద నిగా పెట్టాలని మండల పేద ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురిజాల శ్రీధర్ పత్రికా ముఖంగా ఈ పాలకులకు ఈ ప్రభుత్వ అధికార యంత్రంగానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..

# ఎంఆర్ఎఫ్ కార్మిక అధ్యక్షునికి సన్మాన కార్యక్రమం




**సంగారెడ్డి కాంసెన్సీ, (తెలంగాణ పత్రిక ) జూన్ 18**
బుధవారం రోజున పెద్దాపూర్ గ్రామంలో ఎంఆర్ఎఫ్ లో నూతనంగా గెలిచిన కెపిఎస్ యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల. చంద్రశేఖర్ అన్నగారికి పెద్దాపూర్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ saik immam Anna gari. మరియు తాజా మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ అన్న గారి మాజీ సర్పంచ్ శ్రీశైలం అన్నగారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. మాజీ సర్పంచులు మాట్లాడుతూ శేకర్ అన్న గారి సేవలు ఇంకా విస్తరించాలని కార్మికులకు ఆయన చేస్తున్న కృషి ఎంతో ఉందని అందుకే కార్మిక సోదరులు ఏమాహేమీలైన CITU రాష్ట్ర నాయకులు BMS జాతీయ నాయకుల పైన గెలిపించిన ఎంఆర్ఎఫ్ కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నూతనంగా గెలిచిన కేపీఎస్ అధ్యక్షులు అన్న శేకర్ అన్న గారు మాట్లాడుతూ నా పైన కార్మికులు పెట్టిన బాధ్యతను నా పైన కార్మికులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఖచ్చితంగా కర్మిక సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలులో పాలు పంచుకుంటానని వారినీ నా కంటి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో KPS UNION నాయకులు పెద్దాపూర్ గ్రామ పెద్దలు & పెద్దాపూర్ ఎంఆర్ఎఫ్ కార్మిక సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందిలి

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**నాణ్యతలేని పనుల విషయంలో చర్యలు తీసుకోవాలి**



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 18**
జగిత్యాల పట్టణ 31 వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 20 లక్షలతో నూతనంగా వేసిన 280 మీటర్ల సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్ జ్యోతి,మీర్ ఖాజిం,సుల్తాన్ ఉద్దీన్, ఎఇ శరన్,మున్సిపల్ సిబ్బంది,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్గనూర్ గ్రామంలో పాఠశాల గేటుకు తాళం వేసిన తిరుపతి




**తెలంగాణ పత్రిక జూన్ 18 దండేపల్లి**
దండేపల్లి మండలం వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనుల బిల్లులు రాకపోవడాన్ని నిరసిస్తూ అమ్మ అదర్శ పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ విజయ భర్త తిరుపతి బుధవారం పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై అక్కడికి చేరుకుని నచ్చజెప్పడంతో తాళం తీయడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళారు. బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న చైర్మన్ కు బిఆంఎస్ పార్టీ నాయకులు మద్దతు పలకడంతో కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ నాయకులు వాగ్యుద్దానికి దిగారు. దీంతో ఎస్సై లక్సెట్టిపేట సిఐకి విషయం తెలపడంతో లక్సెట్టిపేట ఎస్సై సురేష్ సిబ్బందితో రావడంతో గోడవ సద్దుమణిగింది.

# స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా వినతిపత్రం అందజేత




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 18**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్థానిక సమస్యలు తీర్చాలంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించి వినతి పత్రం అందజేశారు గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ లో 16 వార్డులు ఉన్నాయి దాదాపుగా అన్ని వార్డులలోనీ ప్రజలు ఎన్నో సమస్యలతో బాధపడుతూ ఉన్నారు వారి సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు ప్రత్యక్షంగా కాగితాల రూపంలో రాసిచ్చిన పరిష్కారం మాత్రం కావడం లేదంటూ బుధవారం రోజున ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోనే అతి పెద్ద మేజర్ గ్రామపంచాయతీగా పిలవబడే గంభీరావుపేట నేడు స్థానిక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది, రాత్రిపూట వీధి దీపాలు వెలగక విష పురుగులు సంచరిస్తున్నాయి, గ్రామపంచాయతీ ప్రతి సంవత్సరం మురికి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేసేది దోమల మందును మిషన్ ద్వారా గ్రామం మొత్తం పిచికారి చేసేది, రోడ్ల పక్కన మురికి కాలువ పక్కన మొలిచే పిచ్చి మొలకలను గడ్డిని తొలగించేది ఈ సంవత్సరం వీటిపై దృష్టి సారించకపోవడంతో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా స్థానిక ప్రజల దృశ్య సమస్యలు అన్నింటిని గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ( రాజు పంతులు), పత్తి స్వామి, రాజేష్ తోపాటు మహిళలు పాల్గొన్నారు

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రినీ కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూన్,18, తెలంగాణ పత్రిక.**
ఇటివల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకం కాబడిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను బుదవారం హైదారాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి మర్యాద పూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వేములవాడ రాజన్న ప్రసాదం ఇచ్చి కండువాతో సత్కరించారు.

# మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కార్యదర్శిలను సన్మానించిన బిజెపి నాయకులు



**మేడ్చల్ జూన్ 18 (పీపుల్ డైరీ):-**
మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శులుగా నియమితులైన బండి విష్ణు గౌడ్, బొక్క సురేందర్ రెడ్డిలను గిర్మాపూర్ బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి విష్ణు గౌడ్, బొక్క సురేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ కార్యవర్గం మాపైన నమ్మకం ఉంచి మాకు పదవి బాధ్యతలు అప్పుజెప్పడం సంతోషకరంగా ఉందని అలాగే బాబాయ్ బాధ్యతలు కూడా పెరిగాయని అన్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షులు చీర్ల సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బొక్క శ్రీనివాస్ రెడ్డి, వంగేటి హనుమంత్ రెడ్డి, చెల్కల అనిల్ రెడ్డి, ముక్కెర మురళీ, వంగేటి మల్లా రెడ్డి, చెల్కల శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్.



**సంగారెడ్డి జూన్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**
సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను సంగారెడ్డి తహిసి ల్దార్ జైరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను తహసిల్దార్ జై రాం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంగారెడ్డికి ట్రాన్స్ఫర్ మీద వచ్చినటువంటి ఎమ్మార్వో కలవడం అభినందనీయమని. తమ యొక్క విధులను నలుగురికి సాయపడేలా ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేయాలని జయరాంకు తెలియజేశారు. ప్రతి మనిషిలో ఒక హృదయ వికార మనస్తత్వం ఉంటుంది కాబట్టి మనం మంచి వారమైతే ప్రజలందరూ మంచివారు అవుతారని ఆయన తెలిపారు.. ప్రజల మండల పొందాలంటే మనం పని చేసి చూపియ్యాలని అలాంటప్పుడు మీరు కూడా తహసిల్దార్గా మీ వంతు కృషి మీరు చేయాలని ఆయన తెలవడం జరిగినది.

# చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )**
చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం

**ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి**

**కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి**





**మేడ్చల్ జూన్ 18 (తెలంగాణ పత్రిక):-**
పేదవారికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం అమలు చేయడం జరుగుతుందని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణా రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా బుధవారం ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించిన రమణారెడ్డి, సంజీవ్ రావు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం నిలబడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు రూ. 5 లక్షలు అందించి, స్వంత ఇల్లు నిర్మించుకునే అవకాశాన్ని కల్పించడం మా ప్రధాన లక్ష్యం అన్నారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అధికారులు సహకరించాలని అన్నారు. పేదల ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు కావాలని అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరావు, విగ్నేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మండల్ బిసి సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్, సుధాకర్, శ్రీరామ్ రెడ్డి, బావని వెంకటేష్ యాదవ్, ఫేక్ సలాం, మేడ్చల్ జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్, భాషయ్య, ముత్యాల గౌడ్, మండల సేవదల్ అధ్యక్షులు కుమార్, ప్రసాద్ గౌడ్, నర్సింగ్ గౌడ్, గంగాధరీ శీను, కొమ్ము ప్రభాకర్ , సుఖ శ్రీనివాస్, సుఖ అశోక్, ఆకుల నరసింహ, పెంటయ్య, బాలు ముదిరాజ్ గ బైండ్ల మురళి లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బిజెపి నాయకుల ధర్నా.



**గంగాధర జూన్ 18 ( తెలంగాణ పత్రిక) :**
గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బ్రిడ్జినీ పునః నిర్మాణం చేయాలనీ మండల బీజేపీ శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో లక్ష్మీదేవిపల్లి నుండి గంగాధర కు వెళ్ళే గ్రామస్తులు కానీ విద్యార్థుల పరిస్థితి కానీ చాలా దారుణంగా ఉందని ఈ బ్రిడ్జి వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే బ్రిడ్జి పునః నిర్మాణం చేయాలనీ డిమాండ్ చేసారు.గత ఎన్నికల ముందు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లక్ష్మీదేవిపల్లి బ్రిడ్జి నిర్మాణం గురించి మాట్లాడుతూ గెలిచిన వెంటనే నిధులు మంజూరు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కానీ గెలిచిన తరువాత ఆ హామీని మర్చిపోయారు. ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేసినట్లే అని అన్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాగే ఆలస్యం చేస్తే మరోసారి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి మరింత భారీగా ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, మల్యాల వినయ్ సాగర్ (జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి), జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వినుకొండ నరసింహారెడ్డి, గాలిపల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, సత్యనారాయణ, వినోద్ తదితరులు, వివిధ గ్రామాల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 80 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిబోయే హై లెవల్ వంతెన శంకుస్థాపన.

- **నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి.**
- **అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు**
- **మానేరు నది వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీయవద్దు**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**









**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )**
ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలోని మానేరు వాగుపై హై లెవల్ వంతెన కొరకు 2024 డిసెంబర్ 4 తేదీన పెద్దపల్లి నియోజకవర్గానికి యువ వికాసం నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 80 కోట్ల రూపాయల నిధులతో జీవో విడుదల చేసిన నేపథ్యంలో తన పట్టుదలతో టెండర్ పూర్తి చేసుకున్న హై లెవల్ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ.ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలన్నారు. ప్రజలకు ఎలా లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించదని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి.

**అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ ప్రాధాన్యత అంశం**

**పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి**

**సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )**
అంగన్వాడీ కేంద్రాలనుమరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అంగన్ వాడి కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ లేని అంగన్ వాడి కేంద్రాల జాబితా సిద్దం చేసి వెంటనే టాయిలెట్స్ నిర్మించాలని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సరిగ్గా పనిచేస్తే అంగన్వాడి కేంద్రాలకు ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్వైజర్లు నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ అంగన్వాడి సెంటర్ లను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు రాబోయే 6 నెలల కాలంలో అక్షరాలు, సంఖ్యల గుర్తింపు, రాయడం వంటి అంశాలలో పురోగతి రావాలని, పూర్వ ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని.పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు.బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించాలని ఎక్కడ దాచాల్సిన అవసరం లేదని, సరైన రిపోర్ట్ లను అందించాలనితెలిపారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పని సరిగా అందేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల తల్లిదండ్రులతో ప్రతి నెలా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పెట్టి బరువు, ఎత్తు ఎంత ఉంది ,ఎటువంటి పౌష్టిక ఆహారం అందిస్తున్నాం, విద్య ఎలా అందుతుంది వాటి అంశాలను వివరించాలని కలెక్టర్ తెలిపారు.సఖీ సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల రికార్డులు పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, అంగన్వాడీ తర్వాత వారు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను పూర్తి చేయాలి

**రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. బుధవారం రోజు పోచంపల్లి మండలం లో గల జబ్లిక్ పల్లి లో నిర్మాణం లో ఉన్నా డబుల్ బెడ్ రూమ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అన్ని మౌలిక వసతులను పూర్తి చేయాలని ఎలాంటి పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి,మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వార్డ్ శుభ్రత పై నిరంతర శ్రమిస్తున్న నాయకుడు -తాజా మాజీ కౌన్సిలర్ దేశి శేఖర్ రెడ్డి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 18:**

స్థానిక 20వ వార్డు రెడ్డి కాలనీలో డంపింగ్ యార్డ్ ల చెత్త చెదారం ప్రదేశాలను గుర్తించి మున్సిపల్ అధికారుల కు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి బుధవారం తెలియజేయగా వెంటనే జెసిబి తో శుభ్రం చేయించారు.మన వార్డుకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు చెత్త ఆటో రావడం లేదు ఒకరోజు తప్పించి ఒకరోజు ఒక్కోసారి వారానికి రెండు సార్లు మాత్రమే చెత్త ఆటో రావడం జరిగేది మా సమస్యను గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించుకోన్నా,మేము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగానే ఉంటూ మా సమస్య పరిష్కారానికి సహకరించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ప్రియతమ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వార్డు సమస్యలను తెలియజేశారు. 20వ వార్డు చాలా పెద్దది గా ఉండి దాదాపుగా 20 అపార్ట్మెంట్లను కలిగి ఉన్నదని ఇట్టి వార్డుకు చెత్త ఆటో రోజు రాక పోవడం వలన స్థానిక ప్రజలు అదేవిధంగా చుట్టుపక్కల షాపులవారు బండ్ల మీద చిరు వ్యాపారాలు నిర్వహించే వారు చెత్తను వార్డులో ఎక్కడపడితే అక్కడ వేసి రెడ్డి కాలనీ నీ అపరిశుభ్రంగా చేస్తున్నారని అదేవిధంగా వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది కూడా సరిపోవటం లేదని ఎమ్మెల్యే కి తెలియజేయగా వారు వెంటనే స్పందించి ఒక కొత్త ఆటో రెడ్డి కాలనీకి కేటాయించడం జరిగింది.అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తెలియజేశారు.అదే విధంగా మన రెడ్డి కాలనీ ప్రజలు ఎమ్మెల్యే చేపట్టిన మన



మిర్యాలగూడ పట్టణ పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకుంటూ వార్డ్ లో ఎక్కడ చెత్త వేయకుండా ఇంటి ముందుకు ఆటో వచ్చినప్పుడే అందులోనే చెత్త వేయాలని దేశి శేఖర్ రెడ్డి కోరారు.

# పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)**

వన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని,భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచాలని స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.బుధవారం రోజు ఆలేరు మున్సిపాలిటీ లో మున్సిపల్ కమీషనర్ తో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు ప్రజలకు ఉపయోగపడే లాంటి మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే మనం చెట్లు నాటాలని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని,చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టును నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్,మెప్మా రిసోర్స్ పర్సన్స్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం సన్న బియ్యం పంపిణీ

**- ఒకేసారి మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణీ.**

**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**



**దుబ్బాక ప్రతినిధి, జూన్18 (తెలంగాణ పత్రిక):**

దేశం మొత్తంలో పేదలకు సాధారణంగా దొడ్డు బియ్యం పంపిణీ జరుగుతున్నప్పటికీ, తెలంగాణ మాత్రం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా నిలిచిందని బుధవారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తుందని తెలిపారు. ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమన్నారు.నేటికీ 80శాతం పంపిణీ పూర్తయిందని, మిగతా 20శాతం ప్రజలు బియ్యాన్ని రేషన్ షాప్ ల వద్ద తీసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఒక్క కొత్త రేషన్ కార్డునూ జారీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇప్పటికే మూడు లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని చూపుతోందన్నారు. వర్షాకాలం పెట్టుబడి సాయంగా రైతులకు 9000 కోట్ల రూపాయల "రైతు భరోసా" నిధులను విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వర్షాకాల పంటలో రైతులు సన్న వడ్లను పండించాలని కోరారు. సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందన్నారు.

# అమ్మనే ఆదిగురువు అక్షరాభ్యాసమే విద్యాభ్యాసానికి తొలి అడుగు

**వెల్గటూర్ జూన్ 18(తెలంగాణ పత్రిక)**

వెల్గటూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల పాషిగామ లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాంశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ మాట్లాడుతూ అమ్మ ఆది గురువు అని అమ్మ చేత అక్షరాభ్యాసం వారి విద్యాభ్యాసానికి తొలి అడుగు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ పశిగామ పాఠశాలలో చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ఉపాధ్యాయుల కృషి వలన విద్యార్థుల యొక్క నమోదు గణనీయంగా పెరగడంతో పాటు జిల్లాలోని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం జరిగిందని తెలియజేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నందయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుని యొక్క అంకితభావానికి ఈరోజు కార్యక్రమమే నిదర్శనమని ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది ప్రభుత్వ పాఠశాల మీద నమ్మకంతో పంపిస్తున్న తల్లిదండ్రులను కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రజిత ,ఆలయ కమిటీ చైర్మన్ బర్పటి జనార్ధన్, గోపతి నరేష్, సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ఇంచార్జీ మంత్రిని కలిసిన... సిద్దిపేట, దుబ్బాక పార్టీ ఇంచార్జీలు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 18 (తెలంగాణ పత్రిక):**

ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కార్మిక , మైనింగ్, ఉపాధి, పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని రాష్ట్ర సచివాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసినట్టు సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారని వారు చెప్పారు.

# వర్షాలు కురవాలని బొంపల్లి లో కప్పతల్లి ఆట




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక )**

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం బొంపెల్లి గ్రామంలో వర్షాకాలం ప్రారంభమై రోజులు గడుస్తున్న వర్షాలు పడటం లేదని వర్షాలు కురిపించు వరుణదేవుడా అని వేడుకుంటూ బొంపల్లి గ్రామంలో బుధవారం కప్పతల్లి ఆటలు ఆడారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా కప్పతల్లి ఆట ఆడుతూ డప్పుచప్పుల్లతో గ్రామంలో ఇంటింటికి తిరిగారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రోజు యాదగిరి గుట్ట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో యాదగిరిపల్లి గ్రామం భూ భారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.భూ భారతి రెవిన్యూ సదస్సు లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.జూన్,20 తేది వరకుఅన్ని గ్రామాల లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025,రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు.అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లను,రిజిస్టర్ల ను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు.భూభారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు.దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.






# మధ్యాహ్న భోజన ప్లేట్లు గ్లాసులు స్టీల్ టబ్స్ వితరణ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 18**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ గంగారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ 1974-75 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ నకు చెందిన పూర్వ విద్యార్థి ముచ్చర్ల వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ వంగ లింగారెడ్డి, లింగన్నపేట వాస్తవ్యులు, కీర్తిశేషులు రాఘవేంద్ర రావు జ్ఞాపకార్థం వారి సతీమణి విమల వారి కుమారుడు మోహన్ మా యొక్క పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిమిత్తము 300 ప్లేట్స్, 50 గ్లాసులు, ఐదు స్టీల్ టబ్స్ సుమారుగా 21000 రూపాయల విలువచేసే వస్తువులను వితరణగా ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెస్ గంగారాం వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అశోక్, ఆంజనేయులు తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు





## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణి



వెల్గటూర్ జూన్ 18(తెలంగాణ పత్రిక )
వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలో ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్, మండల అధ్యక్షులు శైలెందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సుమారు 17 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించిన ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ,మహిళలకు ఉచిత బస్సు మొదలైన సంక్షేమ పథకాలను అందిస్తున్నందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మా ధర్మపురి ఎమ్మెల్యే, మంత్రి లక్ష్మణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్లేశియా, కారోబార్ అప్సర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అప్సర్, వెంకట స్వామి,ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, హమీద్, మహేష్, మణిదీప్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభలకు హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 18
జగిత్యాల జిల్లా కేంద్రం దేవిశ్రీ గార్డెన్ లో బుధవారం నాడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగిత్యాల జిల్లా మహాసభ కు హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య,సంజీవ రాజు,ఎన్నం కిషన్, పాత్రికేయ మిత్రులు,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,మాజీ జెడ్పీ చైర్మన్ వసంత తదితరులు పాల్గొన్నారు.

## గౌరెడ్డిపేటలో దొంగల హల్ చల్

**మహిళ మెడలో నుండి మంగళసూత్రం అపహరణ**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )
పెద్దపల్లి జిల్లాలోని గౌరెడ్డిపేట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామానికి చెందిన సొన్నాయి బెంకం రామచంద్ర భార్య లక్ష్మి ఇంట్లో నిద్రిస్తుండగా దొంగలు మెడలోని మంగళసూత్రం లాక్కొని వెళ్లారు. అదేవిధంగా గ్రామ శివారులోని పలు ఇళ్లలో చోరీకి యత్నించినట్లు గ్రామస్తులు తెలియజేశారు. అర్ధరాత్రి పూట దొంగలు హల్‌చల్ చేయడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై మల్లేష్ దర్యాప్తు ప్రారంభించారు.

## మృతుని కుటుంబానికి అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పరకాల నియోజకవర్గం జూన్ 18
తెలంగాణ పత్రిక
మరియాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంట శేషగిరిరావు అనారోగ్య రీత్యా మృతిచెందగా విషయం తెలుసుకున్న అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుడి అంత్యక్రియలకై ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి వీరగోని రాజకుమార్,రడం భరత్ కుమార్ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊకల్ మాజీ ఎంపీటీసీ విరాబావు కొనాయిమాకుల మాజీ సర్పంచ్ డోల చిన్ని గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనెమల్లారెడ్డి మరియాపురం మాజీ సర్పంచ్ రఘుసాల నర్సింగ రావు, ఊకల్ సొసైటీ మాజీ చైర్మన్ వీర స్వామి,మాజీ వార్డ్ మెంబర్ దిలీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ రాజమౌళి,బిట్ల శివప్రసాద్, మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు నిర్వహించిన టి జిఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




సంగారెడ్డి కాంగ్రెస్ ( తెలంగాణ తెలంగాణ) జూన్ 18
బుధవారం సదాశివపేట మండలంలోని నంది కంది మరియు వెల్టూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా మన టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు హాజరు అయి ప్రజల భూ సమస్యలు అడిగి తెలుసుకోగా ధరణి వచ్చినప్పటినుండి ఈ సమస్యలు మీసేవ సెంటర్లకు వెళ్లి డబ్బులు చెల్లించి ఎన్నో సార్లు అప్లికేషన్లు పెట్టుకున్న సమస్యలు పరిష్కారం కాలేవని చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయం ఆఫీసర్లు ఈ సమస్యను పరిష్కరించే ఆప్షన్లు మా వద్ద లేవని చెప్పారన్నారు. అయితే ఈ ప్రజా ప్రభుత్వంలో మీరు కార్యాలయాల వద్దకు , మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లకుండా ఎలాంటి రుసుము చెల్లించకుండా కార్యాలయ సిబ్బంది మీ చెంతకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతున్నందున రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ గారు, నాయబ్ తహసిల్దార్ గారు, ఆర్ఐ గారు మిగతా రెవెన్యూ సిబ్బంది, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మగ్గం పటేల్ ,చింటూ గౌడ్, ప్రభు, నవీన్, మరియు మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**ఫీజుల పేరుతో ప్రైవేట్ పాఠశాలల నిలువు దోపిడి**

**ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై విద్యాధికారుల చర్యలు శూన్యం**






మేడ్చల్ జూన్ 18 (తెలంగాణ పత్రిక):-
మేడ్చల్ మండలంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చేశారని మెటీరియల్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి. మెటీరియల్స్ పేరిట అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మేడ్చల్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు, టైబెల్టు, యూనిఫాంలు పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తెలపడం జరిగిందని. అదేవిధంగా పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఇదే రకంగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు ఉన్నాయని, కొనుగోలు చేసిన పుస్తకాలకు మరియు వివిధ మెటీరియల్ కు బిల్లులు కూడా ఇవ్వడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడ మేము నిజం చెబితే మా పిల్లలను ఇబ్బంది పెడతారని మాట్లాడలేని పరిస్థితి స్పష్టంగా కనబడుతుందని ఆరోపిస్తున్నారని అన్నారు. అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాలలపై మండల విద్యాధికారి చర్యలు తీసుకోకపోవడం పై పలు అను మానాలకు తావిస్తుందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రైవే ట్ కార్పొరేట్ పాఠశాలలో పుస్తకాలను, యూనిఫాంలు అమ్మితే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు ఆదేశాలు బేఖాతరు చేస్తూ అమ్మకాలు కొనసాగిస్తున్న విద్యా శాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని పాఠశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కన్నెత్తి చూడడం లేదని అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాలలపై అధిక ఫీజుల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపులను రద్దు చేయాలని జిల్లా,మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం,స్కూల్ బ్యాగ్స్ ఐడి కార్డ్స్ అందజేశారు





తెలంగాణ పత్రిక జూన్ 18
రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్చల్ నందు దాతల సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం,స్కూల్ బ్యాగ్స్ ఐడి కార్డ్స్ అందించడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – కర్చల్ మండలం, రాయికోడ్, జిల్లా సంగారెడ్డి విద్యార్థులందరికి స్పోర్ట్స్ యూనిఫామ్స్ డాక్టర్ పి అభినందన్ రెడ్డి అందించారు అలాగే పాఠశాల విద్యార్థులందరికి స్కూల్ బ్యాగ్స్ శ్రీ యం. రాజు, యం.సందీప్, పి.ప్రభాకర్, ఎ.సుభాష్, యస్. ప్రభాకర్ మరియు కె.విష్ణుగౌడ్ అందించారు హైమద్ ఐడి కార్డ్స్ అందించారు ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పంచాయితి సెక్రెటరీ మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి, బద్రి ప్రసాద్ ,గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు

## కలెక్టర్ ను కలిసిన పోలీస్ అధికారులు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 18 (తెలంగాణ పత్రిక):
సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతిని కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.అనూరాధ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించి ఇరువురు కాసేపు చర్చించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

**అధిక సంఖ్య ఉన్న కులాలను విస్మరించడం దారుణం**

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**

**నామినేటెడ్ పోస్టుల్లోనూ అవకాశం కల్పించాలి**

**ఈనెల 30న యాదవుల ఆత్మగౌరవ సభ..యాదవ బిడ్డలంతా భారీగా తరలిరావాలి**

**కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**





ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)
దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ సంఘం సభ్యుడు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల భారత యాదవ సంఘం సభ్యులు రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుందర్ రాజ్ పాల్గొన్నారు. ఈనెల 30న హైదరాబాదులో జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో ఆలోచించి కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా..రాజారాం యాదవ్ యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 30న ఇందిరా పార్క్ లో యాదవ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని రాజారాం యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా ఈ సభ ఉండబోతోందని పేర్కొన్నారు. సభను విజయవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు.హిందూ జాతికి భగవద్గీతను అందించిన జాతి యాదవ జాతి అని, తెలంగాణలో గోల్కొండను నిర్మించిన చరిత్ర యాదవ జాతిదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ నింపబోయే కేబినెట్ పదవుల్లో యాదవ జాతికి పెద్ద పీట వేయాలని కోరారు. అలాగే జనాభా దామాషా పద్ధతిలో యాదవులకు రావాల్సిన నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిపిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలు లేకుండా బీసీలు 52% ఉన్నారని, కానీ ఇప్పుడు ముస్లింలను కలుపుకొని 56% బీసీలు ఉన్నారు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. యాదవులు, మున్నూరుకాపులు లేని మంత్రి మండలి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు మున్నూరుకాపులు కే కేశవరావు, డీఎస్ లాంటి వారు ఎన్నో సేవలు చేశారని చెప్పారు. బీసీలకు మంత్రి మండలిలో సమూచిత స్థానం కల్పించాలని బీసీ కులాల లెక్కన 9 మందికి చోటు కల్పించాలని కోరారు. యాదవులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. చరిత్రలో యాదవులు లేకుండా మంత్రి మండలి లేదని, యాదవ మంత్రి లేకుండా పాలన చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. యాదవులను మరిచిపోతే కచ్చితంగా తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు. మేకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మొదటి అడుగు వేసి ఓట్లు వేసింది యాదవ జాతి బిడ్డలేనని గుర్తు చేశారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడంలో కాంగ్రెస్ ఉద్దేశం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, గిరబోయిన రాజయ్య యాదవ్,మేకల కృష్ణ యాదవ్, మాదం రజనీ కుమార్ యాదవ్, బొల్లె బోయిన కిషోర్ యాదవ్ ,సిద్దిరాజు యాదవ్, గండ్రకోట రాకేష్ యాదవ్, పృథ్వి యాదవ్, ప్రమోద్ యాదవ్, సాయి యాదవ్, రాజు యాదవ్, బండి పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)
ఆలేరు పట్టణం ద్వారకా నగర్ నాలుగవ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం కోసం రాజబోయిన అనూష అశోక్ రాజు బుధవారం రోజు ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,టౌన్ కాంగ్రెస్ మత్స్యశాఖ అధ్యక్షులు బరిగె శ్రీనివాస్ ముదిరాజ్,ఏడవ వార్డు అభ్యర్థి కాసుల భాస్కర్,నవీన్ జావిద్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపవరం కాపుగల్లు మధ్య లింక్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ.



కోదాడ : జూన్ 18 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )
కోదాడ మండలం గణపవరం కాపుగల్లు గ్రామాల మధ్య లింక్ బ్రిడ్జి రోడ్డు పనుల కొరకు రోడ్డు మార్గాన్ని పరిశీలించిన ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ, వారితో పాటు వారి వెంట కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, తొండపు సతీష్ జాబ్బెట్టి నాగప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, ఇర్ల శ్రీనివాస్ రెడ్డి, గాయం కరుణాకర్ రెడ్డి, ఇంటి శ్రీను, కాసాని శ్రీను, జాబిశెట్టి శ్రీను, కుంటి గొర్ల నరసింహారావు, సాయిని సీతయ్య, బలుగూరి వెంకటి, ముడియాల నాగిరెడ్డి, కిట్టయ్య, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలాకి నవ్వుల పువ్వులం

-డా.పాండాల



**పల్లవి:**
చలాకి నవ్వుల పువ్వులం....
విలాస వికసిత ప్రతీకలం....2

**చరణం:**
మిలమిల మెరిసే నక్షత్రాలం...
మిన్నున కదిలే మేటి మబ్బులం2
అమ్మానాన్నల కలల పంటలం
ఆనందాలకు వారసులం ..!!చలాకి!!

**చరణం:**
ప్రశ్నల వర్షం కురిపిస్తాం
ప్రగతి దారిలో పయనిస్తాం 2
ఇగురమే స్వేచ్ఛగ ప్రపంచమంతా
విహంగాలలో విహరిస్తాం..!!చలాకి!!

**చరణం:**
అక్షరాలలో ఇక్షురసాల్ని
పెద్దల బుద్ధితో నెమరేస్తాం 2
పుస్తకాలతో కుస్తీ పడతాం
మస్తకాలకిల చురకలు పెడతాం.!!చలాకి!!

**చరణం:**
తెలియనివెన్నో జిజ్ఞాసతతో
తెలివి దారిలో నేర్చేస్తాం2
ఆటా పాటా ఆకలి యంటూ
పాఠాలన్నీ చదివేస్తాం... !!చలాకి!!

**చరణం:**
పాలబుగ్గల పసిడి మెరుపులం
భవితకు వెన్నెల పూయిస్తాం2
పవిత్ర భారత జయనినాదముగ
కృతకృత్యంలో పయనిస్తాం..!! చలాకి !!

డా.పాండాల మహేశ్వర్
గోసుకొంథ పోచంపల్లి యాదాద్రి భువనగిరి

# మండల స్థాయిలో విద్యార్థుల కు స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

**మండల విద్యాధికారి రాములు నాయక్**

**హైదరాబాద్ జూన్ 18 (తెలంగాణ పత్రిక)**
తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశం కోసం మండల స్థాయిలో విద్యార్థులకు బుధవారం ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఇల్లందకుంట మండల విద్యాధికారి రాముల నాయక్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం సిరిసేడు ప్రభుత్వ పాఠశాల మైదానంలో మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో జూన్23 నుండి 26 వరకు పోటీలు నిర్వహిస్తారని జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి 5 వరకు విద్యార్థులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రం లో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 60మంది బాలికలకు 60 మంది బాలుర లకు అడ్మిషన్ అందిస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, టేకుర్తి మోడల్ స్కూల్ పిజికల్ డైరెక్టర్ రమేష్, బూజునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంపత్, సిరిసేడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.





# రైతు భరోసా నిధులు జమ.

**దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**

**హుజురాబాద్ జూన్ 18 (తెలంగాణ పత్రిక)**
మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు మూడు రోజుల నుండి రైతు భరోసానిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి 6000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు. ఎకరానికి 6000 చొప్పున జమ చేశారు అన్నారు 9 రోజులలో తొమ్మిది వేల కోట్లు అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలలో జమ చేస్తారని అన్నారు. 70 లక్షల రైతన్నల చెంతకి నేరుగా వారు అకౌంట్లో జమ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేసింది అన్నారు మన దేశంలో ఏ రాష్ట్రం ఇంత ఎక్కువ ఖర్చు చేసిన దాఖలాలు లేవు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ధాన్యం కొనుగోలు సన్నాలకు బోనస్ ,రైతు బీమా, పంట బీమా ఇస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం పంట బీమా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పెట్టుబడి సహాయం పొందడానికి ఇంతవరకు దరఖాస్తు చేసుకొని రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం ఈనెల 20 వరకు ఉందని రైతులు వారి వెంట పట్టాదారు పాసుబుక్ ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ మొబైల్ నెంబర్ తో వ్యవసాయ శాఖ ఏవో ,ఏఈవో లకు అందజేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతు భరోసా వస్తున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.



# మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలసిన సంగారెడ్డి వాసులు..



**సంగారెడ్డి జూన్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**
సంగారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమల గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంక టస్వామి గారిని సంగారెడ్డి వాసులు పూల బొకేతో అందజేసిశాలువను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పంబల్ల దుర్గ ప్రసాద్, డివిఎంసి మెంబర్ జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి మరియు విద్యాసాగర్, బి శ్రీకాంత్, మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు. గడ్డం వివేక్ వెంకటస్వామి గారికి పరిశ్రమల ఉపాధి శాఖ గనుల మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పినందున అభినందనలు తెలియజేస్తూ అలాగే ఉమ్మడి జిల్లాకు వెంకటస్వామి గారికి బాధ్యతలు అప్పజెప్పడం అభినందనీయమని వారు తెలిపారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై ని శాలువాతో సత్కరించిన వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు చింత కుమారస్వామి




**నర్సంపేట జూన్ 18 తెలంగాణ పత్రిక**
దుగ్గొండి పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు స్వీకరించిన రావుల రణధీర్ రెడ్డి కి మర్యాదగా పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముద్దునూర్ యూత్ నాయకులు బోల్లేపల్లి వెంకటేశ్వర్లు వికలాంగుల సంఘం దుగ్గొండి మండల అధ్యక్షులు చింత కుమారస్వామి.నగేష్ రాజకుమార్ లు పాల్గొన్నారు

# బడి బయట ఉన్న పిల్లలను గుర్తిస్తే 1098 ఉచిత నెంబర్ కు ఫోన్ చేయండి

**- చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్**




**కరీంనగర్ టౌన్,జూన్18(తెలంగాణ పత్రిక)**
తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలని గ్రామంలో ఒక అబ్బాయి పాంశాల కు వెళ్లడం లేదు అని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు సమాచారం మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ ఔట్రీచ్ వర్కర్ రమేష్ 1098 కేసు వర్కర్ సాయికిరణ్ తో కలిసి గ్రామంలోని అబ్బాయి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించారు, సంబందించిన ప్రాథమిక పాఠశాలను సందర్శించి అబ్బాయి గురించి పాఠశాల ప్రిన్సిపాల్ టీచర్స్ తో చర్చించి, అబ్బాయి బడికి వచ్చేవిదంగాప్రోత్సాహించాలని కోరారు. అనంతరం అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చదువు యొక్క ప్రాముఖ్యత, హక్కుల గురించి వివరించారు, బడి బయట ఉన్న పిల్లల సమాచారం ఉన్న పిల్లులు ఆపదలో ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మహేష్, ఔట్రీచ్ వర్కర్ రమేష్, 1098 సాయికిరణ్ గౌడ్ టీచర్స్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం12 అవుతున్న ఓపెన్ కానీ ఎంఈఓ కార్యాలయం

**జిల్లా అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.**



**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ,)జూన్ 18**
డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కా ర్యదర్శి అనిల్ జిల్లా అధికా రులను కోరారు ఈరోజు సదాశివపేట ఎంఈఓ కార్యాలయానికి తాళం వేసి ఉండడం చూసి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ఆవేదన వ్యక్తం చేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు విద్యార్థులకు అందు బాటులో ఉండే ఎంఈఓ కార్యాలయానికి తాళం వేయడం ఏమిటని ప్రశ్నించారు దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి సదాశివపేట ఎంఈఓ పైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ విధంగా కార్యాలయాలకు తాళం వేసి ఉండటం ఏమిటని ప్రశ్నించారు కార్యాలయాలకు ప్రజలు రాకూడదని తాళం వేశారని ప్రశ్నించారు వెంటనే తాళాలు ఓపెన్ చేయించాలని కోరారు

# మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరిస్తా జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జూన్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**
సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రీ ప్రావీణను మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ భాయ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలో కళాశాలలో సందర్శిస్తానని కళాశాలకు ఉన్నటువంటి ఇబ్బందులు ఏమిటో తెలుసుకుని పరిష్కరించేలా చూస్తానని కలెక్టర్ తెలపడంతో కళాశాల ప్రిన్సిపల్ అరుణ బాయి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వర లక్ష్మి, నవ్య, పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూన్ 18 (తెలంగాణ పత్రిక)**
రాష్ట్ర సెక్రటేరియట్ లో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

# భూభారతి సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం - ఎమ్మార్వో సర్ఫరాజ్

**- పిప్రి, బిలోలి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు**



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 18 (తెలంగాణ పత్రిక):**
భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతు న్నాయని లోకేశ్వరం తాసిల్దార్ సర్ఫరాజ్ నవాజ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పిప్రి,బిలోలి గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ దరఖాస్తులను అధికారులు ఆన్లైన్లో క్రోడీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదస్సులు ఈ నెల 20 వరకు కొనసాగుతాయని తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిప్రి గ్రామంలో రైతుల నుంచి మొత్తం 33 దరఖాస్తులు, బిలోలి గ్రామంలో 23దరఖాస్తులు స్వీకరించినట్టు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లలిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు సులోచన,శాంతన్, అనసూయ, రికార్డ్ అసిస్టెంట్లు విజయ,సాగర్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వాసాలమర్రి గ్రామానికి రానున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఆకుల ఆగవ్వకు ఇందిరమ్మ ఇళ్ల మొదటి ప్రోసిడింగ్**

**ఇవ్వనున్న మంత్రి,ప్రభుత్వ విప్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రోజు ఉదయం 9:00 గంటలకు ఆదాయం గృహనిర్మాణం సమాచార,ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామంలో 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వులను పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంలో వాసాలమర్రిని అభివృద్ధి చేయాలని కోరగా అధికారులు వాసాలమర్రి గ్రామంలో సర్వే చేసి రిపోర్టు ఇచ్చారని,నేడు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వస్తున్నట్లు తెలిపారు.వాసాలమర్రి గ్రామాన్ని గత ప్రభుత్వం అభివృద్ధి చేస్తానని చెప్పి వదిలేసారాని చెప్పారు.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే వాసాలమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు వాసాలమర్రి గ్రామంలో సుమారు 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు..వాసాలమర్రి గ్రామంలో అల్లనేరడి పళ్ళు ఇచ్చి ఆగం చేసిన అగవ్వ కు మొదటి ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్ అందజేయనున్నట్లు తెలిపారు.కులగొట్టిన వాసాలమర్రి గ్రామాన్ని రేవంత్ రెడ్డి సహకారం తో కడుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా నేడు వాసాలమర్రి గ్రామంలో జరగబోయే సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.







## మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పట్నం ప్రసాద్ ను ఏకగ్రీవ ఎన్నిక



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ఐజేయు ప్రెస్ క్లబ్ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా పట్నం ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా గడ్డం తిరుపతి, గజ్జెల శ్రీనివాస్, కత్తెరపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ వేణుగోపాల్, కోశాధికారిగా కాసరపు శ్రీధర్ గౌడ్, కార్యదర్శిగా అతికం రాజశేఖర్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మైలారం మహేష్ , కూస రవి, కార్యవర్గ సభ్యులుగా దుంపేటి శ్రీనివాస్, పెంతల సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పట్నం ప్రసాద్ ను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పట్నం ప్రసాద్ మాట్లాడుతూ: తన నియమాకానికి కృషి చేసిన జర్నలిస్టు సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుల సమస్య ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సావనపల్లి గణేష్,శరత్, లు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి




**- ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్**

నార్సింగి జూన్ 18 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ డి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు స్థానిక ఎస్బిఐ చౌరస్తాలో ఎస్సై అహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,గంజాయి పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలియని నెంబర్ల నుంచి ఎవరైనా ఫోన్ చేసి ఓటిపిలు అడిగితే చెప్పొద్దని తెలిపారు.మొబైల్ ఫోన్ కి వచ్చే వెబ్సైట్ లింకులు ఓపెన్ చేయకూడదన్నారు.దానివల్ల నగదు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు చూసి ఉచితంగా డబ్బు వస్తుందని ఆశపడి మోసగాళ్ల ఉచ్చులో పడకూడదన్నారు. ఎవరైనా పొరపాటున సైబర్ నేరాల బారిన పడి డబ్బు కోల్పోతే వెంటనే సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలన్నారు.లేదా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల గురించి మీ స్నేహితులకు,బంధువులకు కూడా తెలపాలన్నారు.అలాగే యువత తెలియకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళొద్దన్నారు.ఎవరైనా గంజాయి విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే జీవితాలు నాశనం అయిపోతాయన్నారు.ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిజీ మైనార్టీ బాలికల పాఠశాలలో యోగ కార్యక్రమం




కోటగిరి తెలంగాణ పత్రికజూన్ 18.బోధన్ మండలంలోని 11వ అంతర్జాతీయ యోగ డే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా యోగ ధాన్యం డాక్టర్ ఆకుల రాధిక కళ్యాణ్ పాడ్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల పాండుఫారంలో యోగ డే కార్యక్రమం నిర్వహించారు. యోగ చేయడంతో ఆరోగ్యంగా ఉంటారని తెలుపుతూ విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఉదయం యోగ తప్పకుండా చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ యోగ ఇన్స్ట్రక్టర్ శ్రావణి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# ఆదిలాబాద్ జిల్లాలో మొదటిసారిగా అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ కార్యక్రమం ప్రారంభం...

**- ప్రయాణికుల ధన, మాన, ప్రాణాలు, భద్రతే ముఖ్యం.**

**- ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 3232 ఆటోల రిజిస్ట్రేషన్ పూర్తి.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ–జూన్ 18 :- ప్రయాణికుల భద్రత రక్షణ ధ్యేయంగా ఆదిలాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రజల రవాణా కు అతిముఖ్యంగా ఉండే ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమాన్ని జిల్లాలో లాంచనంగా ఈరోజు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ రానున్నది విద్యా సంవత్సరం ప్రారంభం కావున యువతులు మహిళలు ప్రయాణికులు భద్రత చర్యలలో భాగంగా జిల్లాలోని ఇప్పటివరకు 3232 ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఆటోలలో ముందు భాగంలో, వెనుక భాగములో క్యూఆర్ కోడ్, జిల్లా ప్రత్యేక నంబరు కలిగిన పోస్టర్ అతికించబడి మరియు లోపలి భాగంలో ఆటో డ్రైవర్ వివరాలు, క్యూఆర్ కోడ్ మరియు ఆదిలాబాద్ ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడే విధంగా తగు పోస్టర్లను శాశ్వతంగా అతికించడం జరుగుతుంది. దీని ద్వారా ప్రయాణికులు ఎక్కిన వెంటనే క్యూఆర్ కోడ్ కనబడుతుంది దానిని స్కాన్ చేసిన తర్వాత, ప్రయాణికులకు ఒక వెబ్ అప్లికేషన్ లోకి వెళ్తుంది అందులో మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన తర్వాత, వారికి మూడు భద్రత ఆప్షన్లు కనబడతాయి అవి లిట్రాక్ మై లొకేషన్,ఎమర్జెన్సీ కాల్,కంప్లైంట్ మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ట్రాక్ మై లొకేషన్ అనే ఆప్షన్ను ఎంచుకున్నట్లయితే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయబడి ఉన్నందున కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి మీకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకుంటారు లేనియెడల మీ ఫోన్ను ట్రాక్ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండవ ఆప్షన్ ఎమర్జెన్సీ కాల్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత వెంటనే డయల్ 100 నుండి మీకు ఫోన్ కాల్ వస్తుందని తెలిపారు. మూడవ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మీకు ఎలాంటి ఫిర్యాదు నైనా సమర్పించవచ్చని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా గమ్యస్థాలన చేరుతున్న ప్రయాణికులు ఆటోలకు రేటింగ్ కల్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఆటోలలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, ఉత్తమ రేటింగ్ కలిగిన ఆటోల డ్రైవర్లను యజమానులకు అవార్డులను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరియు ఉన్నతాధికారులు కలిసి మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమ పోస్టర్ను విడుదల చేసి ప్రారంభించారు. ప్రజలు ఆటోల నందు టాక్సీ ల నందు ఎవరైనా వస్తువులను బ్యాగులను బంగారు ఆభరణాలను మరిచిపోయిన ఎడల మీకు సులువుగా లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఆటోలలో ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరిగిన వెంటనే డయల్ హండ్రెడ్ కు సమాచారం అందించి సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని తెలిపారు. ఈ అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ లో పాల్గొన్నటువంటి ఆటో డ్రైవర్లు యజమానులకు 350 రూపాయలు చెల్లించిన తర్వాత ఒక సంవత్సరం పాటు లక్ష రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఆటోలు, టాక్సీలు దొంగతనానికి గురైనప్పుడు వెంటనే సీసీటీవీ కెమెరాల ఆధారంగా కనుక్కునే సౌలభ్యం పోలీస్ యంత్రాంగానికి ఉంటుందని తెలిపారు. నేరాల నియంత్రణకు, నేరాల అదుపునకు ప్రతి ఒక్కరూ అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. చివరగా జిల్లా ఎస్పీ స్వయంగా ఆటో వద్దకు వెళ్లి అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ పోస్టర్ను ఆటోకు అతికించి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ఎస్ఐలు ముజాహిద్, అశోక్, మహేందర్, దేవేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# దామరతోగులో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

**- దామెరతోగు,నేతకాని గుంపు ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన, గుండాల పోలీసులు**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 18 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు.ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు.అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు.మావోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని తెలిపినారు.ఇల్లందు డిఎస్పి చంద్రభాను, మాట్లాడుతూ యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు,జైలు పాలు కావద్దని సూచించారు.వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు డిఎస్పి చంద్రబాను గార్లు తమ చేతుల మీదుగా అక్క నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు.పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు.మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషా ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్,ఎస్సై రవూఫ్ మరియు గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ వితరణ

తెలంగాణ పత్రిక జూన్ 18 ఖమ్మం స్టాపర్/వైరా వైరా లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ వైభవం ఆధ్వర్యంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు సరిత దంపతుల పెళ్లిరోజు వేడుకలు వైరా సాయి మందిరంలో బుధవారం ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపామురళీకృష్ణ చేతుల మీదుగా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కాంపెల్లి శిరీషకు కుట్టుమిషన్ను సభ్యుల సమక్షంలో అందించారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం సహాయం చేయడంలో సభ్యులు ముందుకు రావాలని వారి కుటుంబ పోషణకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన శిరీష కు కుట్టు మిషన్ అందించటం మంచి సేవా కార్యక్రమని అన్నారు అనంతరం లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య పెనుగొండ ఉపేంద్రరావును ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు కట్ల సురేష్, గద్దె నీరజ, తాటికొండ రాము, మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కార్యదర్శి. గుండేల రవికుమార్, కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, జిల్లా అధికారి గ్రంధి ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కరరావు, కోణతం రాజారావు తదితరులు పాల్గొని పెళ్లిరోజు శు




భాకాంక్షలు తెలియజేసినారు.

# ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి...

**- ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు.**

**- బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారు.**

**- స్కాంలు బీఆర్ఎస్ చేస్తే,స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతున్నాము.**

**- ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం.**

హుజురాబాద్ జూన్ 18 (తెలంగాణ పత్రిక)గెలిచిన 15 నెలల్లో కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపులు,అరాచకాలు,అక్రమాలు చేసి హుజురాబాద్ పరువుతీస్తున్నాడనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీభక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసాడు కాబట్టే కౌశిక్ రెడ్డి భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని,గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు.ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు...

**కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..**

బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటిఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.




**దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం..**

దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మిమోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు.స్వచ్ఛందంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- జిల్లా అధ్యక్షులుగా ద్యావర సంజీవ రాజు**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 18తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జే ఎఫ్) జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం నిర్వహించిన మూడవ జిల్లా మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ద్యావర సంజీవ రాజు, జిల్లా కార్యదర్శిగా మేన్నేని రవీందర్ రావు,జిల్లా కోశాధికారిగా మేన్నేని శ్రీనివాస్ రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఆముద లింగారెడ్డి తోపాటు మరో ముగ్గురు ఉపాధ్యక్షులు,5గురు సంయుక్త కార్యదర్శులు,15 మందిని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నూతన కార్యవర్గాన్ని ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి,ఫెడరేషన్ జాతీయ నాయకులు పులిపలుపుల ఆనందం, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్,వళ్ళాల జగన్,



రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి కుడితాడి బాబురావు, సభాధ్యక్షులు ఎన్ జైపాల్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్:రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గా నియమితులైన అనసూయ సీతక్కను హైదరాబాదులోని మంత్రి క్యాంప్ ఆఫీసులో బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్:రేకులపల్లి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించారు.అనంతరం రూరల్ నియోజకవర్గం, నిజామాబాద్ జిల్లా గురించి,పార్టీ బలోపితం , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇన్చార్జి మంత్రి అనసూయ సీతక్క తో నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్:భూపతి రెడ్డి చర్చించారు.



# స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ పర్యవేక్షించిన ఎంపీడీవో శశికళ





ఇల్లంతకుంట జూన్ 18 తెలంగాణ పత్రిక తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికైఇల్లంతకుంట మండల స్థాయి సెలక్షన్స్ బుధవారం ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ ఎంపికలను ఎంపీడీవో శశికళ పర్యవేక్షించారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై మండలంలోని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని పర్యవేక్షణలో ఈవెంట్స్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శశికళ, ఎంఈఓ సిహెచ్. శ్రీనివాస్, హెచ్ఎం మేకల పావని, పంచాయతీ కార్యదర్శి అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ సంపత్ రావు, సాన బాబు, రాజు, సాబీర్, మామిడి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ గోంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొంగూరి మురళి

చర్ల జూన్ 18( తెలంగాణ పత్రిక) మండల పరిధిలో ఉన్న గొంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో గోంపల్లి గ్రామంలోని గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొంగూరి మురళి (బుజ్జులు), మేడబత్తిని గోవర్ధన్, రాట్నాల శ్రీరామమూర్తి సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దు అని, రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాము, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా



రాజు, తడికల బుల్లేబ్బాయి, సిద్ది రాజశేఖర్, తడికల చంద్రశేఖర్, మైపా ఈశ్వర్, భయ్యా సుగుణ, భోగాల చంద్రకళ, కొంగూరి దమయంతి, తోకల రాణి, పిట్ట సావిత్రి, తోకల రాములమ్మ, గందురి వెంకటేశ్వర్లు, పిట్ట నరసింహారావు, తోటమల్ల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పై దాడి కుట్రలో భాగమే..

**- ఆర్ఎంపి పై దాడి కుట్రలో భాగమే..**
**- జిల్లా ఆర్ఎంపి,పిఎంపిల నాయకుల వెల్లడి...**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ర్యాలీలో జరిగిన దాడి సంఘటన కుట్రలో భాగమేనని ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల నాయకులు ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన శాంతియుతంగా నిర్వహిస్తున్నా ర్యాలీలో జరిగిన సంఘటన తమకు ఆందోళన కలిగించింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ కల్పించి వైద్యులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ, పిఏంపిలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమలోని ఐక్యతను చూసి ఓర్వలేని కొందరు శాంతియుతంగా చేస్తున్నా ర్యాలీని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా కొందరు నాయకులు మహిళను రెచ్చగొట్టి తమ పైకి ఉసిగొల్పారని ఆరోపించారు.డిచ్ పల్లి మండల




కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడుగా కొనసాగుతున్న అశోక్ పై మహిళ దాడి చేయడం హేయమైన చర్యని తాము ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.తామంతా డాక్టర్ అశోక్ కు మద్దతుగా జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఆర్ఎంపీ, పిఏంపిల అధ్యక్షులు రాజా గోపాల్ చారి,ఆర్మూర్ శ్రీనివాస్,చందు, సాయిలు,ఖలీల్,అజార్, మోస్రా గంగారెడ్డి, బొద్దుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాపను దత్తతకు అందించిన జిల్లా అదనపు కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 18 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశుగృహ నుండి బుధవారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన దంపతులకు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ చేతుల మీదుగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా ఒక పాపను దత్తతకు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పాపను దత్తతకు తీసుకున్న తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలి... వారికి ఇష్టమైన రంగంలో ప్రోత్సహం ఇవ్వాలి... పిల్లల బంగారు భవిషత్ కు బాట వేసే పూర్తి బాధ్యత మీదే అని చెప్పారు. అంతేకాకుండా జిల్లాలోని పిల్లలు లేని దంపతులు పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలో గల శిశు గృహ/ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. అక్రమంగా పిల్లలని దత్తత తీసుకుంటే చట్ట



ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జీ.లక్ష్మీకాంత్ రెడ్డి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, బాలల పరిరక్షణ అధికారి రాజు, రమేష్ మరియు శిశు గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్ జూన్ 18(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా న్యాయవాది కొత్తపెల్లి రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బొడగం అంజిరెడ్డి, కోశాధికారిగా బెక్కం తిరుపతి లు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,క్లబ్ సభ్యులు కాటిపెల్లి రాంరెడ్డి,గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి



దివాకర్,కొమ్ముల ఆది రెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,వాసం ప్రసాద్,రాంప్రసాద్,వెంకట్ రెడ్డి,నవీన్,శ్రీనివాస్, శివప్రసాద్, మురళి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడు స్వచ్ఛంద సంస్థ బృందం వాజేడు నూతన ఎస్సై కి సన్మానం

వాజేడు ( తెలంగాణ పత్రిక) జూన్ 18 వాజేడు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సతీష్ ను కాఫెడు స్వచ్ఛంద సంస్థ వాజేడు బృందం సన్మానించారు. ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలవతో సన్మానించారు. కాఫెడు సంస్థ చేసే సేవలు గురించి ఎస్సై గారికి తెలియ పరచడం జరిగింది.



# మడిపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు

**- భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ**
**- జమ్మికుంట మండల తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి**

హుజురాబాద్ జూన్ 18 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం రోజున నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 342 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై వచ్చాయని తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు నీలం శ్రీనివాస్ డిటి ఈ సత్యనారాయణ, ఆర్ ఐ శంకర్, ఆర్ ఐ రమేష్, ఏ ఎస్ ఓ



రాంప్రసాద్, ఏ ఈ ఓ కార్యదర్శి అంజిరెడ్డి ఇతర రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) మంచిర్యాల జిల్లా నాలుగవ మహాసభ ల ఆవిష్కరించడం జరిగింది

మందమర్రి టౌన్ జూన్ 18 (తెలంగాణ పత్రిక) మందమర్రి సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంచిర్యాల జిల్లా 4 వ మహాసభల పోస్టర్ ల నుఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, మరియు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమ నాధుని సుదర్శన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ గార్లు మాట్లాడుతూ ఈనెల 21,22, తేదీలలో మంచిర్యాల జిల్లా నాలుగవ మహాసభలు మంచిర్యాలలో జరుగుననిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లు గా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య




పాల్గొని ప్రసంగించెదరని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు పరచాలని ఈ మహాసభలో తీర్మానాలు చేస్తూ ప్రజా పోరాటాలు దృతం చేస్తూ ప్రజల మౌ

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**- గంగాధర ఎస్సై వంశీ కృష్ణ**

గంగాధర జూన్ 18 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం నరేంద్ర విద్యాలయం లో విద్యార్థులకు మాదక ద్రావ్యల నిర్ములన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నిర్ములన పై అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు. ఎక్కడైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ బానిస అయితే అనారోగ్యం బారిన పడుతారని అన్నారు. అనవసరమైన ఫోన్ కాల్స్, బంధువులు జబ్బుపడ్డారని, ఇబ్బందుల్లో ఉన్నారని ఫోన్ వస్తే నమ్మవద్దని అన్నారు. వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలి అన్నారు. మెసేజ్, లింక్ వంటివి ఓపెన్ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై



స్వాతి, పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



జూన్ 18 (తెలంగాణ పత్రిక)చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ శివారులోని కావేరి పరిశ్రమ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని రామాయంపేట ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన అధికారులు 270 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బిహార్ రాష్ట్రానికి చెందిన రాజుదేవ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ నరేందర్ తెలిపారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



సంగారెడ్డి జూన్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి .భవాని చంద్రన్న మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి న్యాయస్థాన సముదాయ భవనంలోని జిల్లా జడ్జి చాంబర్లో ప్రధాన న్యాయమూర్తికి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ (బి ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో అమలు చేసే న్యాయ సహాయ కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. జిల్లాలో కలెక్టర్ మరియు న్యాయమూర్తి కలుసుకోవడం ఆనందం వ్యక్తం చేశారు.

## బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా గ్యార మల్లేష్ నియామకం




రంగారెడ్డి జూన్ 18 ( తెలంగాణ పత్రిక ):-బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా గ్యార మల్లేష్ నియామకం అయ్యారు.బుధవారం రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం బేహన్జి కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కమిటీ పదాధికారులు ఏడు అసెంబ్లీల పదాధికారుల సమావేశం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో 13 సంవత్సరాలుగా బీఎస్పీ పార్టీకి ఎన్నో సేవలు అందించిన గ్యార మల్లేష్ ని రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం,భారత రాజ్యాంగం రక్షణ కోసం,బహుజనులకు రాజ్యాధికారం కోసం,బీసీలకు న్యాయబద్ధమైన 60% రిజర్వేషన్ ల కోసం,ప్రభుత్వ విద్యా,వైద్యం,ఉపాధి కోసం శక్తికి మించి పని చేస్తానని ప్రమాణం చేసారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిలు దొడ్డి శ్రీనివాస్,బండారి రవికుమార్ ముదిరాజ్,జిల్లా కమిటీ సభ్యులు 7 అసెంబ్లీ ల నాయకులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సేవలు మరువలేనివి

- మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, కామ్రేడ్ డాక్టర్ సిహెచ్.శంకర్ రావు
- మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే జీఎం
- అరుణ్ కుమార్ జైన్ పదవి విరమణ అభినందన సత్కార సభ
- రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సేవలును కొని ఆడిన జోనల్ అధ్యక్షులు, కామ్రేడ్ కాల్వ శ్రీనివాస్
- జోనల్ వ్యాప్తంగా తరలి వచ్చిన మజ్దూర్ యూనియన్ నాయకులు







సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 18 తెలంగాణ పత్రిక :మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కేంద్ర కార్యాలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జోనల్ అధ్యక్షులు కామ్రేడ్ కాల్వ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని పూలమాలలు,బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ జోనల్ జనరల్ సెక్రెటరీ,కామ్రేడ్ డాక్టర్ సిహెచ్.శంకర్ రావు మాట్లాడుతూ అరుణ్ కుమార్ జైన్ సేవలు మరువలేనివిఅన్ని అన్నారు. రైల్వేఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారని,ఇండియన్ రైల్వే సికింద్రాబాద్ జోన్ అగ్రగామిగా నిలిపారని అన్నారు.రైల్వే ఉద్యోగుల సౌకర్యార్థం స్పెషల్ వార్డుల ఏర్పాటు,క్యాతలిక్ ల్యాబులు, 20 గెస్ట్ రూముల నిర్మాణం చేపట్టారని అన్నారు. సికింద్రాబాద్ జోన్ లో సుమారు 15 వేలకు పైగా నూతన ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత అరుణ్ కుమార్ జైన్ కి దక్కిందన్నారు.తిరుపతిలో కల్యాణ మండపం ఏర్పాటు నిధులు మంజూరు చేశారని శంకర్ రావు అన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ మజ్దూర్ యూనియన్ నాయకులు వ్యక్తిగత పనులకన్నా ఉద్యోగుల సంక్షేమం కొరకు ఎక్కువగా పని చేస్తారని, కార్మికుల సంక్షేమం కోసం పని చేసే చరిత్ర ఉన్నది, కాబట్టే మజ్దూర్ యూనియన్ ను కార్మికులు మొదటి స్థానంలో గెలిపించారని అన్నారు. నిజాయితీతో నిరంతరం పని చేసే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్ రావు తనకు ఆదర్శం అన్ని అరుణ్ కుమార్ జైన్ అన్నారు.మజ్దూర్ కార్యాలయం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానన్నారు.అలాగే ఉద్యోగుల పని తీరుతోనే ఇండియన్ రైల్వేలో సికింద్రాబాద్ జోన్ కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ మేనేజర్ నీరాజ్ అగర్వాల్, జనరల్ మేనేజర్ సెక్రెటరీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ ఎలక్ట్రీకల్ ఇంజినీర్ బ్రీజ్ మోహన్ మీనా, ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మల రాజారామ్, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఆరోమా ఠాగూర్,ప్రిన్సిపాల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్దార్థ,మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్,అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయభాస్కర్,రామకృష్ణ, భారటే, శ్రీనివాస్ రెడ్డి ,జోనల్ కోశాధికారి సరోజినీ రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్,హైదరాబాద్ డివిజనల్ కృష్ణ, విజయవాడ డివిజనల్ సెక్రెటరీ లీలా,వర్క్ షాపు డివిజనల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి, నాందేడ్ డివిజనల్ సెక్రెటరీ మాణికుమార్, ఈడిబి డివిజనల్ సెక్రెటరీ సంజీవయ్య, సిసిఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి,వైస్ ప్రెసిడెంట్ రాంమ్మోహన్ లతో పాటు పలువురు మజ్దూర్ యూనియన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్లలో అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోండి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడిపెల్లి రవి



మంగపేట,జూన్18(తెలంగాణ పత్రికబుచ్చంపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కాటూరు నాగయ్య జంగం భానుచందర్ ఎడ్ల నరేష్ పల్లె శోభన్. అను నలుగురు కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ సీతక్క పేరు వాడుకుంటూ అక్క కుమారుడు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సూర్య పేరు వాడుకుంటూ.. వారితో దిగిన ఫోటోలు అమాయకులకు చూపిస్తూ.. మాకు అక్కకు దగ్గర మేము చెప్పింది చేస్తదని ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని. యువ వికాసంలో లోన్ ఇప్పిస్తామని డబ్బులు వసూలు వసూళ్లు చేస్తున్నారు ఈ నెల లో కొందరికాడా వసూలు చేశారు కానీ మనం అధికారంలో ఉన్నాము కాబట్టి బయపడ్డారు మంగళవారం వచ్చిన వీడియో చూసాక వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వచ్చిస్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తారని వాస్తవం అధిష్టానికి మండల అధ్యక్షునికి మండల ప్రజలకు చెపుతున్న వాస్తవం నాపేరు పగిడిపల్లి రవిని నేను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకున్ని పైగా వారే. మీటింగ్లు పెట్టి ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని పార్టీ ముఖ్య నాయకులను గ్రామ పేరును కాంగ్రెస్ పార్టీని చెడగొడుతున్నారు. వాస్తవంగా డబ్బులు తీసుకుంటే బయట పెట్టమని చాలెంజులు విసురుతున్నారు. నేను మీతో చెప్పినది ఏమనగా.. స్వయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన నా దగ్గరే కూడా యువ వికాసం ఇస్తామని పదివేల రూపాయలను కాటూరు నాగయ్యతో కలసి నలుగురు వ్యక్తులు అడిగారు అడిగింది. వాస్తవము. నేను మొదటగా ఐదు వేల రూపాయలు ఫోన్ పే ద్వారా అందజేసింది. వాస్తవం. కాటురు నాగయ్య ఎడ్ల నరేష్ భానుచందర్ శోభన్ బాబు అధ్యక్షుని వివిధ హెూదాలో ఉండి కార్యకర్త నైన నా వద్దనే ఈ విధంగా అడిగి పేపర్లలో దొంగే దొంగలు అన్నట్టుగా పేపర్లో వాస్తవములు ఉంటే బయట పెట్టమని ప్రకటనలు ఇస్తున్నారు. అందువలన నేను బయట పెట్టకు తప్పడం లేదు. నాకాడ నలుగురు మాట్లాడిన వీడియో మరియు వాయిస్ రికార్డింగ్ సాక్షులు బాధితులు ఉన్నారు బుచ్చంపేటలో ఎవ్వరిని అడిగిన చెబుతారు అందరికడా ఉన్నాయి ఇట్టి విషయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య అన్న. వీరిపై చర్య తీసుకోకపోతే రానున్న స్థానిక ఎన్నికలలో బుచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్తి పరాభవము తప్పదు కావున వెంటనే వీరిపై చర్య తీసుకుని కాంగ్రెస్ పార్టీని నాయకుల మనోభావాలను కాపాడి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్టీ విజయం సాధించుటకు సహకరిస్తారని కోరుతున్నాను.

# బేగంపేట్ పాటిగడ్డలో పోలీసుల కార్డాన్ సెర్చ్

### - డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ పాల్గొన్న ఏసిపిలు,ఇన్స్పెక్టర్






సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 18 తెలంగాణ పత్రిక : ఉత్తర మండల పరిధిలోని బేగంపేట్ పాటిగడ్డ, ఎన్బీటీ నగర్లో పోలీసులు మంగళ వారం రాత్రి పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు.రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ కార్డాన్ సెర్చ్లో 540 ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ మేరకు స్థానికులతో సంభాషించిన పోలీసులు వారి సమస్యలను సైతం అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో పలు వాహనాల సంబంధించి ఎలాంటి డాకుమెంట్లు,నంబరు ప్లేట్లు లేని 29 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతాల్లో 11 మంది రౌడీ షీటర్లు,షీటర్లు కార్యకలాపాలపైన ఈ ప్రాంతంలో వారు నివాసముంటున్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా వారికి అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎలాంటి నేరాలకు పాల్పడరాదని, యాంటి సోషల్ యాక్టివిటీస్లో పాల్గొంటే తిరిగి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా స్థానికంగా నివాసముంటున్న మక్బూల్ (42)అనే వ్యక్తి గుడ్ లక్ పాన్ పేరుతో నిర్వహిస్తున్న పాన్ షాప్ లో అక్రమంగా విదేశీ సిగరెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు.అతని షాపులో నిలువ చేసే సుమారు రూ.4లక్షల విలువైన 430 ఫారిన్ సిగరేట్ బాక్సులను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ వెల్లడించారు.ఈ కార్డాన్ సెర్చ్లో డీసీపీతో పాటు అడిషనల్ డీసీపీ అశోక్,ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు మొత్తంగా 212 మంది పోలీసులు తదితరు పాల్గొన్నారు..

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి సారూ.....

- కార్పొరేట్ షాపును తొలగించండి
- లేనియెడల ఆత్మహత్యలే శరణ్యమంటున్న స్వర్ణకారులు
- ముస్తాబాద్ మండల స్వర్ణకారుల ఆవేదన







ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వర్ణకారుల మండల అధ్యక్షుడు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్వర్ణకారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ........ గత కొన్ని రోజుల క్రితం మండల కేంద్రంలో కార్పొరేట్ జ్యువెల్లరీ సిరి జగదాంబ షాప్ ని తొలగించాలని 15 రోజులు రిలే నిరాహార దీక్ష చేశామని,దీనికి రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపారని, షాప్ ను తొలగిస్తామని చెప్పి హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆ కార్పొరేట్ జువెలరీ షాప్ ను తొలగిస్తామని మాట ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని బాధని వ్యక్తం చేశారు. ఆ కార్పొరేటు షాపు వల్ల తమ జీవనాధారం దెబ్బతింటుందని షాపు కిరాయి కట్టలేని స్థితిలో ఉన్నామని అన్నారు. ఆ షాప్ ని తొలగించని యెడల మాకు ఆత్మహత్యలు శరణ్యం అంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన మాట నిలబెట్టుకొని షాపుని తొలగించి స్వర్ణకారులను ఆదుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు చింతోజి బాలయ్య, వెంగళం శ్రీనివాస్, చింతోజ్ అమర్ రాజు సంతోష్, నాగరాజు, హనుమయ్య చారి,వెంకట్ రమణ, భాస్కర్,నరేష్ మండల స్వర్ణకారులు పాల్గొన్నారు.

## తొలిసారి సమావేశమైన మార్కెట్ కమిటీ పాలకవర్గం



కొండపాక, జూన్ 18,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం కొండపాక మార్కెట్ కమిటి పాలకవర్గం మొట్టమొదటి సమావేశం ఏర్పాటు చేస్కుంది. మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టినటువంటి వ్యవసాయానికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా, అభివృద్ధి అయినా రైతుల పక్షాన ముందు ఉండి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్ట పర్శరాములు, డి ఎం నాగరాజు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు అందజేస్తాం

**- అనారోగ్య సమస్యలతో స్వర్గస్తులైన సీనియర్ కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు.**

**- పూలతో పార్థివ దేహానికి నివాళులర్పించి.. అంత్యక్రియలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ .అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక– బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ –జూన్ 18 :–బాధిత కుటుంబానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు బుధవారం రోజు ఉదయం 4 గంటలకు విధులలో ఉంటూ తుది శ్వాస విడిచిన కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మరియు ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పాల్గొనడం జరిగింది. కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు 1990 సం" బ్యాచ్ కు సంబంధించిన వ్యక్తి, గత మూడు సంవత్సరములుగా పక్షవాతంతో బాధపడుతూ ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నారు. ఏం నాగేశ్వరరావు స్వస్థలం బజార్హత్నూర్ మండలం జాతర్ల గ్రామం, బుధవారం రోజు స్వగ్రామం నందు జరిగిన అంత్యక్రియలలో జిల్లా ఎస్పీ సిబ్బందితో సహా పాల్గొని పుష్పగుచ్ఛంతో, పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది. తదుపరి బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిడ్డమైన చర్యలు చేపడుతూ ఉండాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. రానున్న ఎలక్షన్లు పంచాయతీ ఎలక్షన్లో కావున అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో నిజాయితీగా వ్యవహరించినప్పుడు పోలీసు వ్యవస్థ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంపొందించబడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ ఏ వెంకటేశ్వరరావు, ఇచ్చోడ సీఐ బండారి రాజు, బజార్హత్నూర్ ఎస్సై సంజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ కళాశాలలో నూతన హంగులతో విద్యా విధానం



**- ప్రభుత్వ కళాశాలలో చదువు విద్యార్థులకు అనేక ప్రయోజనాలకు నెలవు**

తెలంగాణ పత్రిక జూన్ 18 వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఇంగ్లీష్ లెక్చరర్ ఎ.కురుమూర్తి బోటనీ లెక్చరర్ విశ్వన్ మండలంలోని ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ కళాశాలలో చదివితే లభించే అవకాశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో చదివినటువంటి విద్యార్థులకు గవర్నమెంట్ ఉద్యోగాలలో కొంత శాతం రిజర్వేషన్ ఉంటుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మేదపల్లి, మొట్లంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్స్ తీసుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో సదస్సు నిర్వహించారు

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నిర్వహించే పరీక్ష కు విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నిర్వహించే పరీక్ష కు విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కొరకు వివిధ రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థలు నివేదించిన వివిధ పోస్టులకు ప్రత్యక్ష నియామకం కోసం కమిషన్ ఓపెన్ కాంపిటీటివ్ కంప్యూటర్ ఆధారిత పరీక్షను ప్రాంతీయ సంచాలకులు రగుల్ కె. ఐ.ఎ.ఎస్., ఆధ్వర్యంలో నిర్వహిస్తుందన్నారు.పోస్టుల వివరాలు, వయోపరిమితి, అవసరమైన విద్యార్హత, చెల్లించాల్సిన రుసుము, పరీక్షా పథకం, దరఖాస్తు చేసే విధానము కొరకు ఈ క్రింద సూచించిన వెబ్సైట్ లో పూర్తి సమాచారం వివరంగా ఇవ్వబడిందన్నారు. %https://ssc.gov.in% అందుబాటులో ఉందని అభ్యర్థుల డాష్బోర్డ్తాజా దశ-%xxxx%/2025/ఎంపిక పోస్టుల వివరాలునోటిఫికేషన్ (%https://ssc.gov.in/rhq-selection-post/rhq-post-details%) లింక్ ఇవ్వడం జరిగిందన్నారు.దరఖాస్తులను కమిషన్ వెబ్సైట్ %httpsssc.gov.in% ద్వారా మాత్రమే ఆన్లైన్ మోడ్లో సమర్పించాలన్నారు.ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 23 06 2025 (23:00) గంటలు), ఆన్లైన్ ఫీజు చెల్లింపు చేయడానికి చివరి తేదీ 24.06.2025 (23:00 గంటలు)గా పేర్కొన్నారు.దక్షిణ ప్రాంతంలో,కంప్యూటర్ ఆధారిత పరీక్ష 24 జూలై 2025 నుండి 04 ఆగస్టు,2025 వరకు (తాత్కాలికంగా) 24 కేంద్రాలు/నగరాలలో ఈ క్రింది విధంగా జరుగుతుందన్నారుఆంధ్రప్రదేశ్లో 12 కేంద్రాలు,పుదుచ్చేరిలో 01 కేంద్రం,తమిళనాడులో 08 కేంద్రాలు %d% తెలంగాణలో 03 కేంద్రాలు.ఈ నోటిఫికేషన్ గురించి అవగాహన కల్పించడానికి మరియు ప్రయోజనాలను పొందడానికి కాబోయే అభ్యర్థులు/అభ్యర్థులలో (విద్య %d% కార్మిక శాఖల ద్వారా) విస్తృత ప్రచారం చేపడుతున్నామన్నారు.

# ఉప్పల్ లో జర్నలిస్టు సురేష్ సంస్మరణ సభకు తరలివచ్చిన నాయకులు

**- జర్నలిస్టు సురేష్ సేవలను కొనియాడిన నాయకులు...**

**- జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**- జర్నలిస్టుల సేవలు మరువలేనివి : ఎన్ వి ఎస్ ఎస్**

**- జర్నలిస్టుకు అండగా ఉంటా రాగిడి లక్ష్మారెడ్డి**



కామారెడ్డి , జూన్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు మాదిరాజు సురేష్ సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు హాజరయ్యారు. బుధవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభకు ప్రముఖులు హాజరై జర్నలిస్టుగా సురేష్ చేసిన సేవలను కొనియాడారు. ఉప్పల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సురేష్ చేసిన సేవలను అభినందించారు. నాయకులు మాట్లాడుతూ సురేష్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండే జర్నలిస్టు సురేష్ మృతిని ఎవరు జీర్ణించుకోలేక పోతున్నారని , ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వము కృషి చేయాలని ఆయన సూచించారు. సురేష్ కుటుంబానికి తనవంతుగా ప్రభుత్వంలోని పెద్దలతో చర్చించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. సురేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్ట్ సురేష్ ఎంతో చురుకుగా ఉండేవాడని కొనియాడారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణంలో తాను ఎంతో సహకరించానని, అదేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ కూడా ఎంతో చొరవ చూపే వారని గుర్తు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూనే దుర్భరమైన ఆర్థిక పరిస్థితుల్లో తమ జీవనాన్ని నెట్టుకు రావడం బాధ కలిగిస్తుందన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని యావత్ సమాజం కూడా అండగా నిలవాలని కోరారు. జర్నలిస్టు సురేష్ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జర్నలిస్టులు నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతారని పేర్కొన్నారు. అంతకుముందు టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు నాయకులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని అభినందించారు. జర్నలిస్టులకు అండగా ఉండాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సురేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని, ఆర్థికంగా ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న వారిలో ఉప్పల్ గ్రామ ప్రముఖుడు బండి నరసింహారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేకర్, మేకల మధుసూదన్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, అన్న బాలకృష్ణ, ఏ. మోహన్ రెడ్డి, పిల్లి నాగరాజు, కొండల్ రెడ్డి, పల్లె నర్సింగరావు, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కే జగన్, సుఖ కిరణ్ , నిరంజన్ , పంగ మహేందర్ రెడ్డి, తెలంగాణ సంపత్, సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్ రెడ్డి, సిపిఎం నాయకులు ఎర్రం శ్రీనివాస్, వినోద్, ఊర్మిళ లు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సునీల్, ఇతర మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

**జర్నలిస్టుల నివాళి...**

మీడియా అకాడ నుంచి ఆర్థిక సహాయం : టి యు డబ్ల్యు జేఆకస్మికంగా మృతి చెందిన ప్రజా దర్బార్ పత్రిక రిపోర్టర్ మాదిరాజు సురేష్ జ్ఞాపకార్థం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభలో జర్నలిస్టులు నివాళు లర్పించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోత వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గద్దమీది బాలరాజ్, కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వ మీడియా అకాడమీ నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని సాధ్యమైనంత త్వరలో వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అతని కుటుంబానికి మీడియా అకాడ నుంచి ప్రతినెల రూ 3000 పెన్షన్ అందుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు. జర్నలిస్టు సురేష్ సంస్మరణ సభ ను విజయవంతం చేయడంలో కృషిచేసిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరినీ టీయూడబ్ల్యూజే నాయకులు అభినందించారు.

# వాసాలమర్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

తుర్కపల్లి, జూన్ 18 (తెలంగాణ పత్రిక) వాసాల మర్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం వాసాలమర్రిని దత్తత తీసుకొని బంగారు వాసాలమర్రి చేస్తానని చెప్పి అన్ని ఇండ్లను కూలగొట్టి 450 ఇండ్లు సాంక్షన్ చేసి పత్రాలకే పరిమితమైందని ,ఒక్క ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. సుమారు 250 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను నేడు మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాటలకు పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. తిరుమలాపూర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో 1500 కోట్లతో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి కోసం పత్రాలకే పరిమితమైనారని, ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, 10 ఏండ్లు ఎందుకు అభివృద్ధి చేయలేదని ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిని ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. వాసాలమర్రి గ్రామంలో అందరికీ ఇండ్లు, డ్రైనేజీ, సిసి రోడ్లు అసంపూర్తిగా నిలిచిపోయిన పాతశాల కు నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తప్పులు తెలుసుకొని మా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేడు వస్తున్న మంత్రికి అధిక సంఖ్యలో గ్రామస్తులు స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పనిగట్ల సుదర్శన్ ,దొంకని వెంకటేష్, రామగోని వెంకటేష్ గౌడ్, పల్లపు రమేష్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు నిజమైన నిరుపేదలకు మాత్రమే పంచాలి

**- బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్**

గజ్వేల్ ప్రతినిధి, జూన్18,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు ఎలాంటి పక్షపాతం లేకుండా నిజమైన నిరుపేదలకు కేటాయించాలని గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరమ్మ ఇళ్లు నిజమైన నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ బుధవారం గజ్వేల్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అనిత కి వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన క్రింద నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు 32, 426 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తే ఇక్కడ మాత్రం నిరుపేదలకు కేటాయించకుండా కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం, కాంగ్రెస్ నాయకులు చెప్పిన పేర్లు మాత్రమే లిస్ట్ అవుట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి మాత్రమే కేటాయించాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆ ధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నె శేఖర్, మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, మండల ప్రధానకార్యదర్శులు ఇప్ప స్వామి, బారు అరవింద్, మండల ఉపాధ్యక్షులు భీనమైన ప్రభాకర్, శివమల్లు శ్రీకాంత్ గౌడ్, శాతం స్వామి, కార్యదర్శి కూర స్వామి, మండల లీగల్ సెల్ కన్వీనర్ కర్నాల శ్రీనివాస్, యువ నాయకులు అనిల్, మండల నాయకులు గణేష్, నర్సింలు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# కొంతన్ పల్లి రెవెన్యూ సదస్సు



శివంపేట/తెలంగాణ పత్రిక 18 శివంపేట మండలం కొంతన్ పల్లి బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ కమలాద్రి రైతుల భూ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు రైతుల సమస్యలను త్వరగా పరిశీలిస్తామని తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిననిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి



మామడ మండల్ ప్రతినిధి జూన్ 18( తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పొంకల్ గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేయడం జరిగింది, అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్. భీమ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించడం పేద ప్రజలకు వరంగా మారింది. లబ్ధిదారులు వెంటనే త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు కావలసిన మెటీరియల్ ఇసుక, సిమెంటు, స్టీలు తక్కువ రేటుకు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నిర్మల్ ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి,%జూ% రఫీ, సల్కం శేఖర్, మంగు లింగన్న, రెడ్డి నర్సారెడ్డి, మనోహర్, బెజ్జంకి రాజు, ప్రశాంత్, సుదర్శన్ పెద్దింటి వెంకటి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ భక్తంజనేయస్వామి దేవాలయం 33 వ వార్శికోత్సవ మహోత్సవం..



హుజురాబాద్ జూన్ 18 (తెలంగాణ పత్రిక) కొత్తపల్లీ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో 33 వ వార్షికోత్సవ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. అలాగే గణపతి హోమం సుబ్రహ్మణ్య రుద్ర హోమం నవగ్రహ హోమం బలి ప్రధానము. పూర్ణాహుతి... శతకటాభిషేకం. పంచామృత అభిషేకము కుంబాభిషేకము. నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ,ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామ్మూర్తి, ఉపాధ్యక్షులు సిరిమల్లె జయేందర్ గురుస్వామి, జుగురు సదానందం, మాజీ కౌన్సిలర్ ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి సాయికృష్ణ,చుంచు వీరేశం, మర్రి మల్లయ్య, విజయగిరి తిరుపతి, కాసుబోజుల రమేష్, తంగళ్లపల్లి రామ్ కిషోర్, తుమ్మ రాజేష్, పూసల సతీష్, చిరంజీవి,భక్తులు పాల్గొనడం జరిగింది, వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. అన్నప్రసాద దాత బొద్దుల అరుణ రవీందర్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆలయ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు ఆయన వెంట దేశిని కోటి ఇల్లంతకుంట ఆలయ మాజీ చైర్మన్ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ వివిధ వార్డు కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా







పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక) ఇటీవలే సీపీ గా బాధ్యతలు చేపట్టిన జిల్లాసీపీఅంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించి స్టేషన్ సిబ్బందితో కొంతసేపు మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అందుకు అవసరమైన అవగాహనను ప్రతి ఒక్కరిలో కలిగించాలన్నారు.కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు,రికార్డుల నిర్వహణ,స్టేషన్ కేసుల స్థితిగతులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు,శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లోప్రజలకు ఎల్లప్పుడూఅందుబాటులోఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయంజరిగేలా పనిచేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు ఉండాలని తెలిపారు. జిల్లా లో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగులు నిర్వహించాలన్నారు.బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ ఐ లక్ష్మణ్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నిత్య తోరణం పచ్చని దంద ఇసుక దందా!









**- రోజు వందల కొద్ది ట్రాక్టర్ల ఇసుక దోపిడీ?**
**- మీడియా ప్రజా కథానాయకుల వాహనాలతో తరలింపు!**
**- పట్టించుకోని జిల్లా మండల మైనింగ్ శాఖలు?**
**- వాగుల్లో ఇసుక అంతా స్వాహానే !**

అశ్వారావుపేట జూన్ 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని ఇసుక మాఫియా విధానం నిత్యం తోరణ పచ్చని దందాగా మారింది రోజు వందల కొద్ది ట్రాక్టర్లు ఇసుక దోపిడీకి గురికావడం దీనికి కొందరం మీడియా మరియు ప్రజా కథానాయకులు వాహనాలతోనే తరలింపు చేస్తున్నారు ఇంతటి అక్రమాలకు ఇసుక గురవుతున్న మైనింగ్ శాఖ జిల్లాలో ఉన్నట్ల అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి అంతేకాకుండా అశ్వరావుపేట సంబంధిత శాఖలు సైతం పట్టించుకోని పరిస్థితి లేకపోవడంతో వాగుల్లో ఇసుక అంతా స్వాహా చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం సమీపంలో ఉన్న ఖమ్మంపాడు వాగు అలాగే అనంతరం సమీపంలో ఉన్న వాగు ముద్దులగూడెం సమీపంలో ఉన్న వాగులో ఇసుక నిత్యం రవాణా గురవుతూనే ఉన్నాయి. పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు ప్రారంభించడంతో ఇటువంటి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది నిత్యం ప్రధాన రహదారిపై ఇసుక రవాణా జరిపే సందర్భంలో హైవే రోడ్డుపై పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఇసుక బకాసురులు సిబ్బంది ఎదుటనే యథాయిచ్ఛగా రవాణా జరిపిస్తున్న రక్షకబటులు సైతం మౌనం వహిస్తూనే వహిస్తుంటారని భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతూనే ఉంది ఇటువంటి దానికి కొందరు అధికారులతో ఇసుక రవాణా దారులు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకొని నిత్యం అక్రమ రవాణాలు జరిపిస్తున్నారని భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది.

## నిత్యం రోజుకి 30 నుంచి 50 ట్రాక్టర్ల ఇసుక రవాణా!

అశ్వారావుపేట మండలంలోని అక్రమ ఇసుక రవాణా కి సుమారు 30 నుండి 50 ట్రాక్టర్లు ప్రతిరోజు ఉదయం రెండు గంటల నుండి రవాణా జరిపిస్తుంటారని ప్రచారం దీనికి కొందరు మీడియా మరియు అధికార పార్టీ నాయకులు కలిసి ఇటువంటి దందాకి పాల్పడుతున్నారని అందువల్లనే అధికార యంత్రాంగం మౌనం వహిస్తుందని పట్టణంలో గుసగుసలాడుతున్నారు సామాన్యుడికి ఒక న్యాయం అధికార పార్టీ మీడియాకు మరో న్యాయమా అంటూ సామాన్య ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు.

## ఒప్పందాల మధ్య రవాణా కార్యక్రమం!

పట్టణంలోని ఇసుక ట్రాక్టర్ల యాజమాన్యం అధికారులతో ఒప్పందాన్ని కుదుర్చుకొని యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరిపేందుకు ఎసులుబాటు కల్పించుకున్నారు ఇటువంటి అగ్రిమెంటు ముందుగా వివిధ రకాల శాఖలకు సంబంధించిన అధికారులకు కొంత నగదును చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం అంతేకాకుండా పళ్ళు పలహారాలు స్వీట్లు మాంసాహారం వంటి పదార్థాలను సైతం సరఫరా చేయటంలో వీరికి సాటి లేదని ప్రచారం భారీ స్థాయిలో కొనసాగుతుంది

## రవాణా ఇసుక లో ప్రభుత్వ ఆదాయానికి గండి?

మండల పరిధిలోని నారాయణపురం ఖమ్మంపాడు అనంతారం దురదపాడు వంటి ప్రాంతాల నుండి అర్ధరాత్రి రెండు గంటల నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరిపించడం వల్ల భారీ స్థాయిలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని కొందరు సిటిజెన్లు మండిపడుతున్నారు అధికార యంత్రాంగం లో లోపం ఉండటంతో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానిక పంచాయతీలకు ఇసుక ర్యాంపులను ప్రభుత్వం కేటాయిస్తే పంచాయతీలకు ఎంతో కొంత ఆదాయం సమకూర్తుందని లేకుంటే గత ప్రభుత్వం తీసుకువచ్చిన మన ఇసుక మన వాహనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రభుత్వానికి రెవెన్యూ సమకూరుతుందని ప్రజా సంఘాలు తెలుపుతున్నాయి ఇప్పటికైనా అశ్వారావుపేట పట్టణంలోని జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా పై నిఘా పెట్టి అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు

# నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ...







**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్**
**- గ్రామాలలో సిసి టీవీల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి**
**- సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని పరిశీలన-ఎస్పీ**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 18:దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.అనంతరం పర్యాటక ప్రాంతమైన వైజాగ్ కాలనీ సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించి అక్కడ జీవనోపాధి కొరకు వచ్చిన ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నిత్యం సుదూర ప్రాంతాల నుండి అనేక సందర్శకులు ఇక్కడికి వస్తుంటారని ఇటీవల కొంత మంది వ్యక్తులు ఇక్కడ నీటి యొక్క లోతు అంచనా వేయలేక ఈతరాక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.బోట్లు నడిపే నిర్వహుకులు పరిసర ప్రాంతాలలో గజ ఈతగాళ్ళు, లైఫ్ జాకెట్స్ లాంటి తగిన ప్రమాణాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా మద్యం సేవించి ఒక ప్రాంత నుంచి వేరొక ప్రాంతానికి బోట్లలో ప్రయాణిస్తే అక్కడే నిరాకరించాలని,సెక్యూరిటీ సిబ్బంది లాంటి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఇక్కడికి వచ్చే సందర్శకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి మౌనిక ఐపీఎస్, దేవరకొండ ఆర్.డి.ఓ రమణా రెడ్డి,డిండి సిఐ బీసన్న, ఎస్బి సీఐ రాము, ఎమ్మార్వో ఉమాదేవి,నేరేడుకొమ్ము ఎస్.ఐ కొటేష్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది వైజాగ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల ప్రమాదంగా ఉండాలి

**- డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 18 తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బుద్వేల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహింపబడిన దోమల నివారణ, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ప్రమాదంగా ఉండాలని పిలుపునిచ్చారు. నీటిని నిల్వ ఉంచకుండా జాగ్రత్త పడాలన్నారు. వీలైనంతవరకు కాచిన నీటిని త్రాగాలని సూచించారు. రోడ్లపై చెత్త వెయ్యవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉదయ్ కుమార్, ఎంటమాలజి సిబ్బంది



పాఠశాల బోధకులు, రాజేంద్రనగర్ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**- సానుకూలంగా స్పందించిన కలెక్టర్...**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18:నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ప్రతినిధులు కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డిని కోరారు.జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించగా బుధవారం టి డబ్ల్యూ జెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇండ్లు, ఇళ్ల స్థలాల అంశంపై జర్నలిస్ట్ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏం.భాస్కర్ ఏ.రామచందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ఆయా మండలాలు,జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఇండ్లు, ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.చాలీచాలని వేతనాలతో బతికీడుస్తున్న జర్నలిస్టులకు...అద్దెలు ఆర్థిక భారంగా మారుతున్నాయని



వివరించారు.జర్నలిస్టుల కోసం గతంలో గుండారం శివారులో స్థల పరిశీలన జరిగినా.. ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని వాపోయారు.ఈ అంశంపై కలెక్టర్ టీ.వినయ్ కృష్ణరెడ్డి సానుకూలంగా స్పందించారు.ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీనిచ్చారు.ఇళ్ల స్థలాల పంపిణీలో సాంకేతిక, రాజకీయ సమస్యలు లేకుండా పరిష్కారం లభించేలా చొరవ చూపుతానన్నారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.వెంకటేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనిత,పరమేశ్వర్, ప్రతినిధులు మధు,రాజు, నరేష్,వినీష్ తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమానికి సన్నాక సమావేశం

ధర్మసాగర్ జూన్ 18 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో( విహెచ్పిఎస్) మండల అధికార ప్రతినిధి గంటే లక్ష్మి ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమానికి మండల ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ జాతీయ కార్యదర్శి గడ్డం కాసిం విచ్చేసి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు ను స్వీకరించిన సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ నాగోల్ హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుందని కావున ధర్మసాగర్ మండల కేంద్రంలోని వికలాంగులు అందరు హాజరై ఆ యొక్క సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొట్ల సురేష్ విహెచ్పిఎస్ జాతీయ నాయకులు బొడ్డు రమణాకర్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల సంధ్యారాణి విహెచ్పీఎస్ మండల



నాయకులుఆరూరి లత విహెచ్పిఎస్ మండల నాయకులు ఎం ఆర్ పి ఎస్.ఎం.ఎస్.పినాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు శాంతి సార్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్డు కమలాకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగారపు శ్రీను ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మహిళ నాయకురాలు మాచర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కిరాయి కావాలంటు నగలు చోరీ చేసిన దొంగ

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జూన్18)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోనిఉప్పల్ గ్రామం బస్టాండ్ సమీపంలో నివసిస్తున్న బాధితురాలు సముద్రాల వెంకటమ్మ భర్త రాయమల్లు, 70 సంవత్సరాలు కులం కుమ్మరి తన భర్త తో కలిసి నివసిస్తుంది, గత మూడు రోజుల నుండి గుర్తు తెలియని వ్యక్తి బాధితురాలి ఇంటి చుట్టూ తిరుగుతూ ఇంటి కిరాయి కావాలని అడిగి, అడ్వాన్స్ ఐదువందాలు ఇచ్చి నిన్నటి రోజున మళ్ళీ బాధితురాలి ఇంటికి రాత్రి సుమారు తొమ్మిది గం. లకు వచ్చి ఇంటి సామానులు వస్తున్నాయని రాత్రి పన్నెండు వరకు నమ్మించి, రాత్రి పన్నెండు గం. లకు బాధితురాలిని మంచినీళ్లు అడిగి, నీళ్లు ఇచ్చే క్రమం లో బాధితురాలి మెడలో ఉన్న పుస్తెళతాడు, నల్లపూసల గొలుసు లాక్కొని వెళ్ళటం జరిగింది ఇట్టి ఘటన పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టానైనాది.ఇట్టి నేరం జరిగిన ప్రదేశాన్ని సెంట్రల్



జోన్ డీసీపీ షేక్ సలీమ , కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి , క్రైమ్ అడిషనల్ డీసీపీ బోనాల కిషన్,క్రైమ్ ఏసీపీ సదయ్య సందర్శించి కేసు చేదించడానికి తగు సూచనలు ఇవ్వటం జరిగింది.

# సీజనల్ వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి





**- మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం**

**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 18:వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మిర్యాలగూడ ప్రజలకు అసౌకర్యం కలగకుండా, నాణ్యమైన ప్రమాణాలను పాటిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ,వాటర్ సప్లయ్ పనులను స్పీడప్ చేసి త్వరగా కంప్లీట్ చేయాలని మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అమృత స్కీం ద్వారా పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పైన అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలో నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త లాంటి సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని తెలిపారు.అభివృద్ధి పనుల్లో పారదర్శకత,వేగం, నాణ్యత ఉండాలన్నారు అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.గత పాలకుల నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో ముందుచూపు లేకుండా రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలను మూసేస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మ్యాన్ హోల్స్ ఎక్కడున్నాయో తెలియక కాస్తంత చిన్న వర్షానికే డ్రైనేజీలు పుడుకుపోయి మురుగు నీరు అంత రోడ్లపై పారుతుంది అన్నారు.ఈ విషయాన్ని నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

# దశాబ్దం తర్వాత నెరవేరుతున్న పేదల సొంతింటి కళ ...

**- ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం....**

**- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలందరికీ న్యాయం..**

గొల్లపల్లి జూన్ 18తెలంగాణ పత్రిక సమైఖ్య రాష్ట్రంలో వివక్ష కు గురైన తెలంగాణ సమాజం ప్రత్యేక రాష్ట్రం వస్తే తమ జీవితాలు బాగుపడతాయని భావించారు. ఇందుకోసం సబ్బండా వర్గాలు ఏకమై ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న కానీ పేదల ఆశలు మాత్రం నెరవేరలేకపోయాయి. గత ప్రభుత్వ%శీ% పది సంవత్సరాల కాలంలో అరచేతిలో స్వర్గం చూపిస్తూ పేద ప్రజలను మోసం చేస్తూ వచ్చింది కానీ ఏనాడు కూడా వారికి న్యాయం చేయలేకపోయింది. కానీ దశాబ్దం తర్వాత నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా సొంతింటి కళను నిజం చేస్తుంది.ఇటీవల గొల్లపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండలంలోని 400 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడంతో పేదల సొంతింటి కళ సాకరమైంది.ఇందులో



భాగంగా బుధవారం రోజు మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మల్లన్నపేట గ్రామంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోయడంతో లబ్ధిదారుల కళ్ళు ఆనందంతో ఉప్పంగిపోయాయి.దీంతో లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ తమ సొంత ఇంటి కళను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని భావోద్వేగానికి గురయ్యారు.

# రెవెన్యూ కనుసైగల్లో అక్రమ మట్టి తవ్వకాలు!






**- గిరిధవర్ టు అనుమతులంటూ మీడియాకి జవాబు!**

**- ఉద్యోగస్తులకు కాసులు ఇస్తున్నామంటూ సమాధానం?**

**- పేట రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది వింత ప్రవర్తనూ**

అశ్వారావుపేట జూన్ 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ రెవెన్యూ కార్యాలయంలో కొందరు మట్టి మాఫియా ముఠా సభ్యులు అధికారులకు ముడుపులు చెల్లించి అక్రమ మట్టి తవ్వకాలను భారీ స్థాయిలో కొనసాగించటం పట్టణంలోనే సంచలనం సృష్టిస్తుంది. మంగళవారం మరియు బుధవారం మండలంలోని పలుచోట్ల అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ ప్రశ్నిస్తే రెవెన్యూ సిబ్బందికి తెలిసి తవ్వకాలు జరుపుతున్నామని మాఫియా చెప్పటం కోసం మెరుపు మండలంలోని ఒకపక్క రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తూ మరోపక్క మట్టి మాఫియా తో భారీ స్థాయిలో ఒప్పందాలను కుదుర్చుకొని సిబ్బంది తవ్వకాలు జరిపించుటకు సహకరిస్తున్నారని భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి మండలంలోని మైనింగ్ శాఖ అనుమతులు లేకుండానే రెవెన్యూ శాఖ మట్టి తవ్వకాలకు ఎలా అనుమతులు జారీ చేస్తున్నారో తెలియని పరిస్థితి దాపురించిందని మండల ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు మండల పరిధిలోని రామన్నగూడెం రెవెన్యూ సదస్సు జరుగుతున్న మరోపక్క మట్టి తవ్వకాలు భారి స్థాయిలో జరుగుతున్నాయని అలాగే నారవారిగూడెం గ్రామంలో మట్టి తవ్వకాలకు రెవెన్యూ అధికారులు పర్మిషన్ ఇచ్చారంటూ సమాధానం చెప్పడం కోసం ఎరుపు అంతేకాకుండా ఓట్ల పల్లి పంచాయితీ నందు వేదాంతపురం సమీపంలో రెవెన్యూ సదస్సు మాటున అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నారని సామాన్యుడికి ఒక న్యాయం మట్టి మాఫియా కు మరో న్యాయమా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాన్య ప్రజానీకం అత్యవసర పరిస్థితులలో మట్టి తవ్వకాల అనుమతులకు రెవిన్యూ సిబ్బందిని అనుమతులు కోరగా మేము కాదని మైనింగ్ శాఖ అని చెప్తారని మట్టి మాఫియా కు మాత్రం భారీ స్థాయిలో తవ్వకాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారో తెలియని పరిస్థితి గా ఉందని జిల్లా కలెక్టర్ స్పందించి మట్టి మాఫియా కు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ అశ్వారావుపేట పట్టణవాసులు కోరుకుంటున్నారు.

# రాజన్న ఆలయం నుండి బ్రిడ్జి వరకు నాలుగో రోజు కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులు





వేములవాడ, జూన్,18, తెలంగాణ పత్రిక. తెలంగాణలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు వెడల్పు పనులు గత నాలుగు రోజు ల నుండి జరుగుతున్నాయి. కోర్టు స్టే లో ఉన్నవి కాకుండాఇప్పటికే సుమారు 200 నిర్మాణాలను తొలగించిన అధికారులు.రాజన్న ఆలయ పరిసరాలలో కొనసాగుతున్న 144 సెక్షన్,రోడ్డు ఇరువైపులా శిథిలాలు, పట్టి దిబ్బలను తొలగిస్తున్న సిబ్బందిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు.ఇప్పటికే 170 మందికి పైగా పరిహారం చెక్కులు తీసుకున్న బాధితులు.

# పాంగ్ర ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18 నిజామాబాద్ కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమాజ సేవలో భాగంగా నగరంలోని పాంగ్ర ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా సామగ్రిని ఉచితంగా బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,పాఠ్య పుస్తకాలు,స్టేషనరీ కిట్,స్నాక్స్ పంపిణీ చేయగా,పిల్లలు హర్షాతిరేకంతో స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెనరా బ్యాంక్ నిజామాబాద్ రీజినల్ హెడ్ వినోద్ బాబు హాజరయ్యారు.అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్దన్,ఎంఈఓ సేవాలాల్,కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నుండి ప్రశాంత్, నితిన్,మధుగుమార్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక బాధ్యతగా విద్యార్థుల అవసరాలను గుర్తించి,ఈ విధంగా



సహాయం చేయడం ఎంతో శ్లాఘనీయం అని అతిథులు పేర్కొన్నారు.విద్యార్థుల్లో విద్యా చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఈ ప్రయత్నం ప్రశంసనీయం అని స్థానికులు తెలిపారు.

# మదినగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ..



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 18, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ చొరవతో మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు సహా ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేష్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ సహా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనితో పూర్వాపరాలు తెలుసుకున్న వారు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డి జిల్లా డిఈఓ కి సమస్యలను వివరించి పాత పాఠశాలను తొలగించి ఒక్క సాఫ్ట్ వెర్ కంపెనీ వర్తుస కార్పొరేషన్ ద్వారా నూతన భావన, తరగతి గదులను పునర్నిర్మాణం చేసి ఆలాగే అప్ గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది జరుగుతుందని డిఈఓ కి లెటర్ ద్వారా వివరించడంతో వారు వెంటనే స్పందించి పాఠశాల పునర్నిర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఎన్ఓసి పర్మిషన్ లెటర్ ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య ,సురేష్ కురుమ , సత్యనారాయణ ,కుమార్ ,శివ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయం వార్షికోత్సవ కోసం గ్రామస్తుల సమావేశం



వెల్దుర్తిమండలం, జూన్, 18 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోహనుమాన్ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి అముద ఆంజనేయులు అన్నారు బుధవారం నాడు వెల్దుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు అనంతరం మాజీ జెడ్పిటిసి ఆముద ఆంజనేయులు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయ నాల్గవ వార్షికోత్సవం ఈనెల 20వ తేదీన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు హెూమాలు అన్నదాన%శీ% నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ వార్షికోత్స కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్లు సంజీవ్ గౌడ్ శేఖర్ గౌడ్ నరసింహా గౌడ్ సుధాకర్ గుప్తా నరేందర్ గుప్తా తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న మేడ్చల్ బస్ డిపో కండక్టర్లు

**- మృతి చెందిన తోటి కండక్టర్ కుటుంబానికి ఆర్థిక సహాయం**



మేడ్చల్ జూన్18( తెలుగు ప్రభ)మేడ్చల్ డిపో కండక్టర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. అంజమ్మ అనే తోటి కండక్టర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మిగతా కండక్టర్లు చందాలు వేసుకొని రూ. 42 వేలను మృతురాలు అంజమ్మ కూతురు మానస వీణకు అందజేశారు. ఈ సందర్భంగా మానస వీణను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆర్థిక సహాయం చేసిన కండక్టర్లను పలువురు అభినందిస్తున్నారు.

# బునియదిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభించిన ఎంపీడీవో రవీందర్

**- పేదోడి ఇంటికల నెరవేరినట్టేనా...?**





తెలంగాణ పత్రిక జూన్ 18 పెబ్బేరు మండలం పునాదిపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా బునియదిపురం గ్రామంలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కోసం మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో రవీందర్, లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఎంపీడీవో లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వజగౌని కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోరే నరేందర్, వనం తిరుపతయ్య, వనం మల్లేష్ యాదవ్, మారమని నాగన్న, ఎస్. కురుమన్న శ్యాంసుందర్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గుడిసె మహేష్, గుడిసె రాముడు, గుడిసె ఎల్లస్వామి, బత్తిని నరసింహ, ఇందిరమ్మ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక...



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 18 శివ్వంపేట మండలంలోని 20 మంది విద్యార్థులను జిల్లా క్రీడా పాఠశాలకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ బుచ్చా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నాలుగవ తరగతి విద్యార్థులకు గోమారం పాఠశాలలో 60 మంది విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. నెల 23 నుండి 26వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం విజయలక్ష్మి, పీడీలు కిషోర్ కుమార్,లతీపా, శ్రీధర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు సురేష్, సల్మాన్ రాజ్, రామచంద్ర రెడ్డి, నర్సా గౌడ్, యాదవ రెడ్డి, మంజుల, శేఖర్, సి ఆర్ పి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూరు శాతం ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ

**- బార్ కోడ్ తో - పుస్తకాలు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు**
**- మండల విద్యాధికారి లావురి. బాలు**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 18: మిర్యాలగూడ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి లావురు బాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠ్యపుస్తకం పై బార్ కోడు తో ముద్రణ.ప్రతి పుస్తకము పంపిణీ వివరాలు ఆన్లైన్లో చూపించడం జరుగుతుంది. పాఠ్య పుస్తకాలను దుర్వినియోగం చేసిన ఎడల సంబంధిత ప్రధానోపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా విజయ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18 తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా విజయ్ కుమార్?ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు.ఈ మేరకు బుధవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు,ఆకుల ప్రసాద్,దేవేందర్, రవీందర్,శంకర్, చంద్రమోహన్,శ్రీలత, చంద్రకాంత్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ. 73 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**- 97,841 మంది జిల్లా రైతులకు లబ్ధి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 18 జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద మూడు రోజుల్లో రూ. 73 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. బుధవారం వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 97,841 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.73,85,58,689 డబ్బులు జమ అయ్యాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# "బనకచర్ల"పై ప్రత్యేక సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 18) ఏపీ చేపడుతున్న గోదావరి- బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును తీవ్రంగా ప్రతిఘటించాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పుతోపాటు రాష్ట్ర పునర్విభజన చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ.. అధికార, విపక్ష ఎంపీలతో కలిసి చర్చించారు.

# మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ నూతన కమిటీని సన్మానించిన ఎంపీ ఈటెల రాజేందర్





మేడ్చల్ జూన్ 18( పీపుల్స్ డైరీ):- ఇటీవల మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మేడ్చల్ మున్సిపల్ బీజేపీ కమిటీ ని మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సన్మానించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లామాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు జాకట ప్రేమ్ దాస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి , మైసరి రాజు, సర్వేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు బండి విష్ణు గౌడ్, సురేందర్ రెడ్డి, సాయికుమార్, డీ.నవీన్ కుమార్,ధాత్రిక లక్ష్మణ్ కోశాధికారి ఉపేందర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు దోసడి రామచంద్ర రెడ్డి,దగ్గు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సుల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**- బాన్సువాడ సబ్ కలెక్టర్ ఇరన్ మై**

కామారెడ్డి, జూన్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం నెమలి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్. ఈ సందర్భంగా దరఖాస్తు చేస్తున్న రైతులతో మాట్లాడి వారి భూ సంభందించిన సమస్యలను తెలుసుకొని భూభారతి చట్టం ద్వారా రైతుల భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని మండల తాసిల్దార్ ను రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# ఎన్.ఎఫ్.బి.ఎస్.పథకానికి వితంతువులు దరఖాస్తు చేసుకోవాలి : తహసిల్దార్ ఇంద్రకర్ అనిత

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక) నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం పథకానికి వితంతువులు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఓ ప్రకటనలో తెలిపారు.బుదవారం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 2017 సంవత్సరం తర్వాత భర్త చనిపోయిన వితంతువులకు ప్రభుత్వం రూ.20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని, దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్,బ్యాంకు పాస్ బుక్,రేషన్ కార్డు,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,కులం సర్టిఫికెట్, దరఖాస్తుదారుని ఫోటోను జతపరిచి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గం నియామకం

**- అధ్యక్షులుగా కోక్కు బాలమల్లు ఎన్నిక**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు కొక్కు బాలమల్లు, ఉపాధ్యక్షులు మారవేని మల్లేశం, పిల్లి మల్లయ్య, కార్యదర్శి రాజం పరశురాములు, సంయుక్త కార్యదర్శి పిల్లి బాలయ్య, కోశాధికారి రాజం పరిషరాములు, సలహాదారులు పిల్లి గంగయ్య, అంబటి అనిల్, పిల్లి మహేష్, మారవేని మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాలమల్లు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అందరూ తనకు సహకరించాలని అందించాలని సభ్యుల తీసుకున్న నిర్ణయాల మేరకు పనిచేస్తానని సంఘ సభ్యులు సహాయ సహకారాలు అందించాలని తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను పెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా




ముందుకు వెళ్లానని తెలుపుతూ నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ రావుల రణధీర్**

నర్సంపేట జూన్ 18 తెలంగాణ పత్రిక మండల ప్రజలకు విజ్ఞప్తి మండలంలోని పలు గ్రామాల ప్రజలకు సూచనలు చేసిన ఎస్ఐ రావుల రణధీర్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్థయాత్రలు, దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు, బంగారి ఆభరణాలను బ్యాంకులలో




భద్రపరుచుకోవాలని లేదా ఎక్కడైనా జాగ్రత్తగా దాచుకోవాలని . ఇండ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని లేని పక్షంలో ఇంటి వద్ద ఎవరినైనా కుటుంబ సభ్యులను ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాల దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ పేర్కొన్నారు.

# ఖాళీ ప్రదేశాలలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు పట్టుబడిన ముఠా

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 18:- కరుణగిరి బైపాస్ రోడ్డు సాయిబాబా తోరణం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశం లో గంజాయి విక్రయాలు జరుపుతున్న ముఠాను మంగళవారం రాత్రి సమయంలో పట్టుకున్నారు. వారి వివరాలు1. కట్టగోరు రవితేజ %=/శీ%. కరుణగిరి టీఎన్జీవో కాలనీ. 2. షేక్ జిలాన్ సైఫ్ %తీ/శీ%. పాకబండ బజార్ ఓ3. షేక్ మహమ్మద్ భాష %తీ /శీ%. సాంబానీ నగర్ 4. బాసిపొంగు గోపి %తీ/శీ%. పిండిప్రోలు 5. కోలా శ్రీకాంత్ %తీ/శీ%. పిండిప్రోలు 6. ఎలగందుల సందీప్ %తీ/శీ%. పిండిప్రోలు (పరారీలో ఉన్నాడు) వివరాల్లోకి వెళితే కట్టగురు రవితేజ షేక్ జిలాన్ సైఫ్ మహమ్మద్ పాషా భాషా పొంగు గోపీలు ఒక ముఠాగా ఏర్పడి జల్సాలకు అలవాటు పడి గంజాయి విక్రయాలకి పాల్పడుతూ ఆదివారం రోజు ఒరిస్సా రాష్ట్రంలోని మల్కానగిరి రెండు ద్విచక్ర వాహనంల మీద వెళ్లి గంజాయి తీసుకొని వచ్చి కరుణగిరి బైపాస్ రోడ్డు వద్ద కాళీ ప్రదేశంలో కోల శ్రీకాంత్ ఎలగందుల సందీప్ లకు గంజాయి విక్రయిస్తుండగా సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ సుంకర రమేష్ ,ఎస్సై శ్రీ హరిరావు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్, హనుమంతరావు, హరీష్, వీరబాబులు మాప్టిలో ఉన్నతాధికారులు డిసీ జనార్దన్ రెడ్డి, ఏసి



గణేష్, ఏఈఎస్ తిరుపతి గార్ల ఆదేశాల మేరకు రైడ్ చేసి పట్టుకుంటుండగా ఎనగందుల సందీప్ పారిపోయాడు మిగతా వారిని పట్టుకుని విచారించగా ఒరిస్సా నుండి ఎండు గంజాయి తీసుకోని వచ్చి ఖమ్మం లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ గారు పట్టుబడిన సొత్తు విలువ ?360000/- ఉన్నట్టు తెలిపారు పట్టుబడిన వారిని నుండి 4 ద్విచక్ర వాహనాలను ఐదు సెల్ ఫోన్లు, (1.205) కేజీస్ ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# అరూరులో ఇందిరమ్మ ఇంళ్లకు భూమి పూజ కార్యక్రమం చేసిన లబ్ధిదారులు...



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనాల మేరకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు అందజేస్తుంది అని అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మన అరూరు గ్రామంలో మొదటి విడతగా 38 ఇల్లు మంజూరు అయ్యాయని చెప్పారు ఇండ్లు రానివారు నిరాశ చంద వద్దని విడతలవారీగా అందరికీ వస్తాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయి అని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జినుకల దానయ్య పలేపాక చెమ్మయ్య మాజీ ఎంపీటీసీ బై కానీ ముత్యాలు సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ చిలకమర్రి కనకాచారి ఆవుల సత్యనారాయణ పెద్దటి రంగారెడ్డి పిట్టల సుధాకర్ చిలుక మర్రి బ్రహ్మాచారి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ సిబ్బంది అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# తుమ్మలను కలిసి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 18 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ యార్డులలో విశ్రాంతి భవనాలను నిర్మించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా శ్రామికురాలు, పేదోళ్ల అమ్మ, డా.మట్టా రాగమయి దయానంద్ బుధవారం వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ లోని సెక్రటేరియట్ వ్యవసాయ శాఖామత్యులు తుమ్మలనాగేశ్వరరావుని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిసి, నూతన విశ్రాంత భవనాలను నిర్మించాలని కోరి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు త్వరలోనే విశ్రాంతి భవనాలకు అనుమతులు ఇస్తానని హామీ ఇచ్చినట్లు



తెలిపారు.

# ఆత్మకూర్ బిజెపి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**- ఆత్మకూర్ బిజెపి మండల అధ్యక్షులుగా అశోక్ భూపాల్**

తెలంగాణ పత్రిక జూన్ 18 వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో ఆర్ఎంపీ అతిథి గృహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి పార్టీ కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా అశోక్ భూపాల్, ఉపాధ్యక్షులు దండు రవి, కోశాల రాజు, పసుపుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎద్దుల ఎల్లన్న, ఎన్ రాఘవేందర్, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, తెలుగు నరసింహ, టి.నరేష్ లను ఎన్నుకొన్నారు అనంతరం బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఎంపీటీసీలను మునిసిపాలిటీలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఇప్పుడు



జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు లేకుండా బిజెపి పార్టీ ఒంటరిగానే పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్ టౌన్, జూన్ 18(తెలంగాణ పత్రిక)నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా బుధవారం ఆయన వెల్లడించారు. నార్కోటిక్ జాగిలం 'లియో'తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు.కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇళ్లలో ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి.నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ కూడా ఈ తనిఖీల్లోపాలుపంచుకున్నారు.ప్రజలు బాధ్యతాయుతంగా



వ్యవహరించి,ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# టీచర్ల కొరతతో - విద్యార్థుల ఆందోళన...

జూన్ 18 (తెలంగాణ పత్రిక)చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి టీచర్ల కొరత ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ గ్రామంలోని గ్రామ పెద్దలకు ఈ విషయాన్ని తెలియజేయడంతో, గ్రామ మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్ ఈ విషయాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్లగా, ఇట్టి విషయమై మెదక్ జిల్లా



విద్యాధికారి రాధా కిషన్ కు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి ఈ పాఠశాల సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. డిఈఓ రాధా కిషన్ స్పందించి త్వరలోనే టీచర్లను సర్దు బాటు చేస్తానని చెప్పడంతో గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిజమైన అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్లు

**- వికలాంగురాలి ఆవేదన**

వరంగల్ జిల్లా జూన్ 18 తెలంగాణ పత్రిక 16వ డివిజన్ గరీబ్ నగర లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని వికలాంగురాలి ఆవేదనఅర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంపై ప్రతిపక్షాల విమర్శలు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగురాలికి గృహలక్ష్మి క్రింద ఇంటి నిర్మాణానం మంజూరు.ఇంటి నిర్మాణానికి పిల్లర్లు సైతం నిర్మించుకున్న మహిళ.ప్రొసీడింగ్స్ పొందేలోపే ప్రభుత్వం మారటంతో నిరాశ్రు రాలైన వికలాంగురాలు.వికలాంగులాలకి డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి మాట తప్పిన పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి. పరకాల నియోజకవర్గంలో ఇల్లు ఉన్నవారికి, కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తున్నారని కార్పొరేటర్



మండిపాటు. వికలాంగురాలైన మహిళకు న్యాయం చేయని పరకాల శాసనసభ్యులపై గరీబ్ నగర వాసుల వ్యతిరేకత.వికలాంగురాలికి మద్దతుగా స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్.

# ఘనంగా ఎస్ కే అజ్జు 22వ జన్మదిన వేడుకలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 18యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన ఎస్.కె అజ్జు 22 వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం 30 మందికి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ యూత్ నాయకులు బత్తిని పాండు మత్స్యగిరి పర్దిన్ తదితరులు పాల్గొన్నారు





# ఎటువంటి ఓటిపిలు చెప్పకూడదు కొల్చారం ఎ ఎస్ఐ సుధాకర్...

తెలంగాణ పత్రిక/కొల్చారం/మండల పరిధిలో ని కొల్చారం గ్రామంలో సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు ఎరుపాటు చేసిన కొల్చారం పోలీసులు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ఓటీపీ చెప్పకూడదని తెలిపారు అలాగే వక్తుల నుండి వచ్చే లింక్ ఓపెన్ చేయరాదు అని కొల్చారం గ్రామా ప్రజలకు వివరించం జరిగింది . ఏదైనా సైబర్ నేరం జరిగితే 1930 కి కాల్ చేయాలనీ తెలిపారు . ఈ కార్యక్రమం లో కొల్చారం పోలీస్ ఏ స్ ఐ సుధాకర్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు



# పాల్వంచ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి జూన్ 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని నాగారం,కేశవాపురం,గ్రామాలలో జరిగిన,భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు. బుధవారం నాగారం, లో జరిగిన సదస్సులో,తాసిల్దార్ ధారా ప్రసాద్, తో కలిసి రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు విధానాన్ని,కొత్వాల, పరిశీలించారు రైతుల సందేహాలకు జవాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధారా ప్రసాద్, ఆర్ ఐ లు రవికుమార్ రెడ్డి, సిహెచ్ నలిన్ కుమార్, డి టి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్మన్ బరిపాటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్



చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి..





**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

మేడిపల్లి–భీమారం (తెలంగాణ పత్రిక) జూన్ 18 మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని, త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని, వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని,రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారుఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి తహసిల్దార్ మునీందర్ ఎంపీడీవో. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

గంగాధర జూన్ 18 (తెలంగాణ పత్రిక) గంగాధర మండలంలోనికొండయ్యపల్లి గ్రామానికి చెందిన రేండ్ల రామస్వామి (74) అనే వృద్ధుడు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన కడుపునొప్పి, మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ ఎన్ని ఆసుపత్రుల్లో చికిత్స పొందినా నొప్పులు తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది, సోమవారం రోజు ఎవ్వరు లేని సమయంలో గడ్డి మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రామస్వామి మంగళవారం రోజు రాత్రి 11 గంటలకు మృతి చెందాడు అని కుటుంబ సభ్యులు గంగాధర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు . కుటుంబ సభ్యులు ఇచిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపారు.

# బిజెపి సీనియర్ నాయకులు కొండ్లె రవికుమార్ కుటుంబాన్ని పరామర్శ చెల్లా శ్రీలత రెడ్డి

కోదాడ : జూన్ 18 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )కోదాడ పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీవాసులు బీజేపీ సీనియర్ నాయకులు కోండ్లే రవి కుమార్ మాతృమూర్తి కోండ్లే కనక లక్ష్మీ వారి మృతి పట్ల వారి కుటుంబానికి సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి, కనక లక్ష్మీ లు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలి ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని ఎందరికో ఉద్యమ స్ఫూర్తిని నింపిన వీరవనిత కనక లక్ష్మి అని అన్నారు.తన జీవన పయనంలో చివరి వరకు ఇతరులకు సహాయకారిగా ఉంటూ ఎందరికో విద్యాదానం చేసిన మహనీయురాలు అని అన్నారు. తెలంగాణ ఉద్యమస్ఫూర్తి నింపటంలో వారు ఎప్పుడూ ముందుండేవారిని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్, కోండ్లే చంద్రకళ, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా



జనార్ధన్ రావు, పైడిమర్రి సతీష్, వెంకటేష్, నాగేంద్ర చారి, యాదా కిరణ్, కనుమర్లపూడి శ్రీహరి, కుక్కడపు వెంకటేశ్వరరావు, మోతుకూరి సత్యనారాయణ చారి,కొదుమూరి ఈశ్వరరావు, మోతుకూరి నాగమణి పత్తి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

ఇరాన్ వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇప్పటికే హద్దులు మీరి ప్రవర్తించిందని, దానిపై స్పందించడంలో చాలా జాప్యం జరిగిందని ఆయన అన్నారు. ఇజ్రాయెల్‌తో ఇరాన్‌కు కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ఈ వివాదంలో అమెరికా జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జూన్ 18 తెలంగాణ పత్రిక నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డే కుమారస్వామి తండ్రి వడ్డే వీరయ్య ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి కీ!!శే!! వీరయ్య కుమారులు వడ్డే కుమారస్వామి, వడ్డే సదానందం, వడ్డే యాకేందర్ ను నేడు పరామర్శించడం జరిగింది..ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్,



నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు అనిశెట్టి జీవన్, బత్తుల రవి, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, నీరటి శివ, తదితరులు పాల్గొన్నారు..

# మర్యాదపూర్వకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కలిసిన నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక )జూన్ 18 అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి .మంత్రి దామోదర్ రాజనర్సింహ .రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ గారిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావీణ్య, మర్యాదపూర్వకంగా మంత్రి ని బుధవారం సంగారెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సంగారెడ్డి జిల్లాలో ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళికలను రూపొందించాలని మంత్రి, జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు నేస్తం, భూభారతి చట్టం అమలు, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, శిశు సంక్షేమ పథకాల అమలు కు కృషి చేయాలని మంత్రి, కలెక్టర్ కు సూచించారు. సామాన్యులకు



ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేలా కృషి చేయాలని మంత్రి సూచించారు.

# సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సిరిసిల్ల అశోక్.

ఇల్లంతకుంట జూన్ 18 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం దాచారంగ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో,అక్షర అభ్యాసం, సీసీ టీవీ కెమెరాలు గ్రామస్తులు, ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై సిరిసిల్ల అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రక్షణకై నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం సీసీటీవీ సర్వే లైన్స్ ఏర్పాటు చేసినట్లు మరియు అదే విధంగా విద్యాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ప్రతి విద్యార్థి చరవాణిని వదిలి విద్య వైపు దృష్టి పెడుతూ సాంకేతికాన్ని అవసరానికి మించి ఉపయోగించకూడదు అని విద్యార్థి పుస్తకంతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని తెలియజేసి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలో పదవ తరగతి మొదటి స్థానం 570 మార్కుల ఉత్తీర్ణత సాధించిన గొడుగు భావన కు ఎస్సై చేతుల మీదుగా చిరు సన్మానం బహుకరిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ప్రాథమిక



పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ బాలరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల నర్సింహం,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్,మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ గద్వాల్ మండల అధ్యక్షులుగా గుర్రం గడ్డ శివ ను నియమించిన

**- బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి %హా% రాజు**

గద్వాల్/గుర్రం గడ్డ(తెలంగాణ పత్రిక) జూన్, 18జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంమమంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ నియోజకవర్గం అధ్యక్షులు బండారి %హా% రాజు మాట్లాడుతూబహుజనులకు రాజ్యాధికారం కోసం కొట్లాడే పార్టీ ఏదయినాఉంది అంటే అది కేవలం బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు, ఎస్సీ,ఎస్టీ,బీసీలు, మైనార్టీలు, అగ్రకుల ఆధిపత్య పార్టీల జెండాలు మోయడం బంద్ చేసి,బహుజన సమాజ్ పార్టీలో చేరి మహనీయుల ఆశయాల కోసం పోరాటంచేద్దాం



రండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిఎస్పీ దరూర్ మండలం ప్రధాన కార్యదర్శి దేవన్న, వరుణ్ పాల్గొన్నారు

# 133.8 కిలోల గంజాయి దగ్ధం...





కరీంనగర్ టౌన్, జూన్ 18(తెలంగాణ పత్రిక)కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న 133.8 కిలోల గంజాయిని ఈరోజు ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమీషనర్ సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఏసీపీలు వేణుగోపాల్, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, సంజీవ్, రజినీకాంత్, అలాగే ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి, ప్రభాకర్ రెడ్డిలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బీజేపీ సోషల్ మీడియా,ఐటి సెల్ కన్వీనర్ గా కొబ్బి సూర్య నియామకం...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 18 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండల బిజెపి సోషల్ మీడియా మరియు ఐటీ సెల్ కన్వీనర్ గా మంగళవారం పిప్రి గ్రామానికి చెందిన బిజెపి క్రియాశీల కార్యకర్త కొబ్బి సూర్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ భైంసా పట్టణంలోని ఎస్ ఎస్ కాటన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పటిష్టతకు పాటుపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. యువకులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తేనే దేశం అభివృద్ధి బాట పడుతుందనే ఉద్దేశంతోనే బిజెపి ముఖ్యంగా యువతను ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం కొబ్బి సూర్య మాట్లాడుతూ ముందుగా మండల సోషల్ మీడియా మరియు ఐటీ సెల్ కన్వీనర్ గా తనను నియమించినందుకు గాను ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులను చైతన్య పరుస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపుకై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరం నారాయణరెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, మండల అధ్యక్షుడు బొడికె సాయన్న, సీనియర్ నాయకులు సాంప్లీ రమేష్, తేలు విలాస్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కొడిమ్యాల జూన్ 18.తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు కొడిమ్యాల,తిరుమలాపూర్ , నాచుపల్లి, రాంసాగర్, డబ్బు తిమ్మాయపల్లి, సంద్రాళ్లపల్లె ,గ్రామాలలో బుధవారం కొండగట్టు గిరి గిరిప్రదక్షిణ.హనుమాన్ సేవా సమితి సభ్యులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరి ప్రదర్శన వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పైడిపల్లి సతీష్ రావు, అబ్బిడి శ్రీనివాస్ రెడ్డి ,చెన్న దేవేందర్ , కంచర్ల గంగాచారి ,బల్ల చిన్న అంజయ్య. కొండూరు ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



## 108లో ప్రసవం...



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలం పాచిల్ల గ్రామంలో తూనం అర్చన (22) రెండవ కాన్పుకు పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్ ను సంప్రదించగా అంబులెన్స్ లో జనగామ మాతా శిశు కేంద్రానికి తరలిస్తుండగా పురటి నొప్పులు అధికమవడంతోమార్గమధ్యలో ( సింగరాజు పల్లి) వద్ద సాధారణ ప్రసవం108 సిబ్బంది సహాయంతో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చి%శీ% ది తల్లి బిడ్డ క్షేమం మాతా శిశు కేంద్రానికి తరలించినట్లు ఈఎంటి రంజిత్,పైలెట్ ప్రశాంత్ తెలిపారు. సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

# మానవత్వం చాటుకున్న గ్రామస్తులు...

**- చనిపోయిన నిరుపేద కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయం**
**- క్వింటాలు బియ్యం అందజేత**
**- రూ.5 వేలు పంపించిన హరీశ్ రావు**

నంగునూరు, జూన్ 18 (తెలంగాణ పత్రిక):చనిపోయిన నిరుపేద కుటుంబానికి గ్రామస్తులంతా అండగా నిలిచారు. తలా కొంత పోగేసి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామస్తుల సాయం నిరుపేద కుటుంబానికి భరోసానిచ్చింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పేర్న రాజు అనారోగ్యంతో బుధవారం మరణించారు. దీంతో గ్రామస్థులు చందాలు వేసుకుని రాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గ్రామస్థులు తోచినంత ఆర్థిక సహాయం అందించడంతో జమ అయిన డబ్బుల నుంచి రూ.35,000 ల నగదును, ఒక క్వింటాలు బియ్యాన్ని రాజు



కుటుంబ సభ్యులకు అందించారు.

### హరీశ్ రావు రూ.5 వేల ఆర్థిక సాయం...

మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పేర్న రాజు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.



గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న హరీశ్ రావు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.5 వేలు పంపించారు. ఈ డబ్బులను బుధవారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో పేర్న రాజు కుటుంబ సభ్యులకు అందించారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి

**- వామపక్ష, బహుజన కార్మిక సంఘాల డిమాండ్**
**- రాష్ట్ర లేబర్ కమీషనర్ అంజయ్య భవన్ ముందు జరిపిన ధర్నా**

కామారెడ్డి, జోన్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాద్ దేశవ్యాప్తంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర లేబర్ కార్యాలయం, అంజయ్య భవనం ముందు బహుజన, వామపక్ష కార్మిక సంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలు మంగళవారం రోజు పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యాక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. 2025, మే-20 న జరగాల్సిన సార్వత్రిక సమ్మె అనివార్యంగా జూలై-9 కి వాయిదా వేయడం వలన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు, ధర్నాలు, సమస్యలపై వినతి పత్రాలు




అందజేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో బాగంగా మే-20, 2025 న ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు, 44 కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు.కనీస వేతనం 30 వేలు, బీడి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు జీఎస్టీ మినహాయించి, జీవన బ్రుతిని చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంభందిత రాష్ట్ర లేబర్ కమీషన్ కార్యాలయంలో సంయుక్త కార్మిక లేబర్ కమీషనర్(హెడ్ క్వాటర్స్) ఆర్. చంద్రశేఖరంకు సమర్పించారు. వెంటనే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళుతామని చంద్రశేకరం తెలియజేశారు. ఈపై కార్యక్రమంలో టిబిఎన్‌సికెయు రాష్ట్ర నాయకుడు కల్లెపు చెంద్రశేఖర్ ప్రసాద్. బిఎల్ టీయూ, రాష్ట్ర నాయకులు, మరోజు,సునీల్, పాండు ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, సేవా సంస్థ రేణుక, టి.యు.జే.ఏ.సి.తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, కె.హెచ్.పి.ఎస్. సుర్గు ప్రబాకర్, ఏ.ఐ.ఎఫ్.టి.యు.(అధ్యక్షుడు) వై.మల్లేష్, టి.బి.వై.జి.యు. కనకం ఆంజినేయులు, అనిల్, పి.యు.కె.యు. ఏ.యాదగిరి తధితర కార్మిక, ప్రజా సంఘాలకు చెందిన నేతలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పిహెచ్సిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**- వైద్యాధికారులతో సమీక్ష సమావేశం -జిల్లా వైద్యాధికారి.శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 18: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు,ఎమ్.ఎల్. హెచ్. పి. లకు, సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం జరిగినది.ఈ సమావేశంలో ప్రస్తుతం ప్రజలకు నీటి ద్వారా,దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ వాటి నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది. ముఖ్యంగా "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమం గురించి వివరించడం జరిగినది. ఇందులో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అవసరం ఉన్నవాళ్లు సరిగ్గా వాడేటట్లు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా మాతా శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భవతిని మూడు నెలల లోపే గుర్తించి వారికి సరియైన సేవలు సూచనలు చేయాలని సూచించారు.సరిగ్గా పని చేయని వారిని తీవ్రంగా మందలించారు.ఈ నెలాఖరులోపు కచ్చితంగా నూటికి నూరు శాతం సేవలు అందించాలని జిల్లాకు



మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా కనగల్, పెద్దవోర పీ.ఎచ్.సి. లలో మంచిగా సేవలందించినందుకు వైద్యాధికారులను మెచ్చుకున్నారు. ఈనెల 21 నాడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి తెలుపుతూ ప్రతి సబ్ సెంటర్లో ఆరోగ్య కేంద్రాలలో ఉదయం ఏడున్నర వరకు యోగ డే నిర్వహించాలని సూచించారు. ఇందులో ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం



వహించేటట్టు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రవి గారు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ అరుంధతి , డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ తిరుపతి రావు డెమో, విష్ణు డిపిఓ, వైద్యాధికారులు సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీల నుంచే శంఖం పూరించనున్న ఎన్సీపీ

**- ఎన్సిపి,ఎన్డిఏ మహా కూటమి బలోపేతమే లక్ష్యంగా కార్యచరణ.**
**-పార్టీ అభివృద్ధికి పోస్ట్ మ్యాన్ లా పని చేస్తా.. తెలంగాణ రాష్ట్ర ఎన్డిఏ,ఎన్సిపి మహాకూటమి అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్. మద్దిశెట్టి సామేలు,**

సత్తుపల్లి జూన్ 18(తెలంగాణ పత్రిక)ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్సిపి.ఎన్డీఏ మహాకూటమి పార్టీ అభివృద్ధికి పోస్ట్ మ్యాన్ లా పనిచేస్తానని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల నుంచే శంఖం పూరించనున్నట్లు ఎన్సీపీ.ఎన్డీఏ మహా కూటమి ప్రత్యక్ష పోరుకి సిద్ధంగా ఉందని అన్నారు. ఎన్సిపి,శివసేన,బిజెపి, మహాకూటమి ఆధ్వర్యంలో ఎన్సీపీ పార్టీ కార్యక్రమాలను పంచాయతీ ఎన్నికల నుంచే షురూ చేస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దాదా ఆదేశాల మేరకు తెలుగు రాష్ట్రాల్లో ఎన్సీపీ పార్టీ జెండాని అత్యధిక స్థానాల్లో గెలిపించి అజిత్ పవార్ దాదా కు బహుమతిగా ఇస్తానని మద్దిశెట్టి సామేలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి నే ఉంటుందని అన్నారు. జాతీయ పార్టీల కూటమిలో జతకట్టిన ఎన్సీపీ బీజేపీ మద్దతు తో స్థానిక పంచాయతీ ఎన్నికల సమరానికి ప్రత్యక్షంగా గాని, మహా కూటమిగా గాని, శంఖం పూరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ భద్రతే ధ్యేయంగా. మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కీలకపాత్ర పోషించే విధంగా ముందుకెళ్తుందని రాబోయే రోజుల్లో బలమైన ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగడం ఖాయం అని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎవరైతే మద్దిశెట్టిని నమ్ముకొని పనిచేశారో వారికి ఎన్సీపీ తరపున నామినేటెడ్ పోస్టులు వరిస్తాయని తీపి కబురు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రాల్లోని పలు సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి చేరవేయడానికి ప్రజల మనిషిగా బాధ్యతాయుతంగా పనిచేస్తానని అన్నారు. గతంలో ఆపద కాలంలో ఆదుకున్న దేశ ప్రజల ఆరాధ్య దైవం ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో బిజెపి పార్టీ జాతీయ స్థాయిలో ఎవరితో జత కట్టిన స్థానికంగా రాష్ట్రాల వారీగా ఎవరికి మద్దతు ఇచ్చిన బిజెపి అడుగుజాడల్లోనే పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఇప్పటికే ఐదు జిల్లాలకు సంబంధించిన ప్రజా సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. భవిష్యత్తులో గ్రామస్థాయి నుంచి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తానని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పార్టీలపై ప్రజలకు నిరాశ నిస్పృహలు కన్నీళ్లు తప్ప మరేమీ మిగలలేదని. 27 సంవత్సరాల క్రితం స్థాపించిన ఎన్సీపీ పార్టీ నుంచి హర్యానా మహారాష్ట్ర లలో



51మంది ఎమ్మెల్యేలు, 10 మంది ఎంపీలు, 12 మంది ఎమ్మెల్సీలు, స్పీకర్ మరియు ఉమెన్ అండ్ ఫోర్స్ మెంట్ వంటి ఎన్నో కీలక పదవులు వరించిన ఎన్సిపి,ఎన్డిఏ మహా కూటమి, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దాదా ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల అధ్యక్షులుగా పనిచేయటం తమ అదృష్టమని మద్దిశెట్టి సామేలు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం ఇప్పట్లో లేనట్లే..!

(తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో)తెలంగాణ రాష్ట్రంలోని రాజీవ్ యువ వికాసం కు అప్లై చేసుకున్న నిరుద్యోగులకు నిరాశే అని చెప్పాలి.ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు రూ.50,000 నుంచి రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని గతంలో ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి విడతగా 50 నుండి లక్ష రూపాయల వరకు అప్లై చేసుకున్న యువతకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రస్తుతానికి నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం,ఖర్చుల మధ్య అంతరం నెలకు రూ.9,000 కోట్లకు చేరుకోవడంతో ఆర్థిక ఒత్తిళ్లు తీవ్రమయ్యాయి.ఈ నేపథ్యంలో కొత్త సంక్షేమ పథకాల అమలును తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాజీవ్ యువ వికాసం పథకం కూడా ఈ నిర్ణయం పరిధిలోకి వచ్చింది.ఈ పథకం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవసరాలను సృష్టించడంతో పాటు,ఆర్థికంగా ఆదుకోవడానికి




రూపొందించబడింది.ఈ పథకం ద్వారా చాలా ఆశలు పెట్టుకున్నారు అయితే ఈ పథకం నిలిపివేతతో నిరుద్యోగ యువతలో నిరాశ నెలకొంది.రాష్ట్రంలో యువత ఉపాధి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ నిర్ణయం వారి ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వం సాధించిన తర్వాత ఈ పథకాన్ని తిరిగి పునరుద్ధరిస్తుందా లేక వేరే ప్రత్యామ్నాయ పథకాలను ప్రవేశపెడుతుందా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# క్రీడా పాఠశాలలకు నలుగురు విద్యార్థుల ఎంపిక...

**- వీణవంక విద్యాధికారిణి శోభారాణి..**

వీణవంక ప్రతినిధి,జూన్ 18( తెలంగాణ పత్రిక).తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 2025- 26 విద్యా సంవత్సరానికి నాలుగో తరగతిలో ప్రవేశానికి వీణవంక మండల స్థాయి ఎంపిక క్రీడా పోటీలను వీణవంక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల విద్యాధికారిణి ఎస్ శోభారాణి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ వీణవంక పాఠశాలలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో 20 మంది విద్యార్థులు పాల్గొని అందులో నుండి నలుగురు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు విద్యాధికారిణి తెలిపారు. మన స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 23 నుండి 26 వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు అర్హత



పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు శ్రీనివాస్, రాజిరెడ్డి,జ్యోతి, మౌనిక క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరం లోని డంప్ యార్డ్ తరలింపు కోసం ఆల్కపూరి వాసుల వినూత్న నిరసన

కరీంనగర్ టౌన్,జూన్18(తెలంగాణ పత్రిక)నగరం లోని డంప్ యార్డ్ వలన శివారు కాలనీలు చాలా ఇబ్బందులను ఎదురుకుంటున్నారు.ముఖ్యంగా ఆల్కపూరి కాలనీ లోని ప్రజలు పొగ వలన శ్వాశ కోశ వ్యాధులకు గురి అవుతున్నారు, డంప్ యార్డ్ తరలింపు కోసం ఎన్ని విజ్ఞప్తులు ఇచ్చిన ప్రభుత్వ అధికారుల నుండి కానీ రాజకీయ నాయకుల నుండి కానీ ఎలాంటి హామి రావట్లేదు అందుకే ఆల్కపూరి కాలనీ కిట్టి మహిళలు రాబోయే ఎలక్షన్స్ లో ఓటు వేయబోము అని ఓటు లేదు- మాకు ఊపిరి కావాలి అనే స్లోగన్ తో ముందుకు వొచ్చి డంపయార్డ్ తరలింపు హామీ వచ్చేవరకు రాబోయే ఎలక్షన్స్ లో ఓటు హక్కు వినియోగించము అని కాలనీ లోని ఇండ్లలో పోస్టర్స్ ని అంటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిపల్లి ఫణిత, సరళ, భాగ్య లక్ష్మి, శోభ, శ్యామల,




సుమతి, అన్నపూర్ణ, శ్రీలత,పద్మ, లావణ్య, కిట్టి మహిళలు పాల్గొన్నారు

# అంగన్వాడి పిల్లలకు మోను ప్రకారం పౌష్టికాహారం అందించాలి

కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రాజెక్టులోని తిరుమలాపూర్ గ్రామంలో అప్గ్రేడషన్ అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలు కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్కు పూలతో స్వాగతం పలికారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను వారు సందర్శించి పిల్లలతో పాటలు పాడించి, బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లోని వంటశాలను సందర్శించి ఫుడ్ మెనూ అడిగి తెలుసుకొని కొత్తగా వచ్చిన పిల్లలకు కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ ల చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అంగన్వాడీ ప్రాంగణంలో గల గ్రౌండ్ మరియు ఆట వస్తువుల గురించి మాట్లాడి వాటిని నిర్మించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని, మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, పూర్వ ప్రాథమిక విద్యలో మంచి శిక్షణ ఇవ్వాలని




కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమల, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సీడీపీఓ, సూపవైజర్ మరియు మండల అధికారులు తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీవో, గ్రామ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 18 (తెలంగాణ పత్రిక)రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి ర్యాలీ తీసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించామన్నారు.రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారు.అలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు.సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.

# భూభారతి చట్టం- భూసమస్యల పరిష్కారం





**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా స్టాఫర్ ,జూన్ 18భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఉత్కూర్ చౌరస్తాలోని ప్రభుత్వ భవనంలో తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి, వెంకట్రావుపేట గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# నిజామాబాద్ కలెక్టర్ ను కలిసిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 18నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణ రెడ్డిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై చర్చిస్తూ ఇందూర్ నగరం అభివృద్ధిపైన ప్రత్యేక ద్రుష్టి సరించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా తన సహాయాసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,ప్రభాకర్, ఆనంద్,పవన్ ముందడ, మరవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ

కామారెడ్డి ,జూన్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సూర్యపేట్ కు చెందిన వాసా జానయ్య వీరమ్మ,భవిరిశెట్టి విశాలాక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసా రాజేంద్రప్రసాద్ సహకారంతో పదివేల రూపాయల విలువైన నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ వాసా రాజేంద్రప్రసాద్ వారి అమ్మానాన్నలు,అత్తమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆరు లక్షల రూపాయల విలువైన వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం 30 వేల నోటు పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలు, అనాధాశ్రమాలలో పంపిణీ చేస్తున్నారని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని వారికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్



ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ విభాగం తరపున అభినందనలు తెలియజేశారు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి పేద వారికి సహకరించాలని ఆకాంక్షించారు.

# ఊరికో బస్సు ఇంటికో దీపం- నినాదంతో పని చేస్తున్నాం

**- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

తెలంగాణ పత్రిక జూన్ 18 ఖమ్మం స్టాపర్/ వైరాఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు.ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు.10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు




అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.కార్యక్రమంలో రవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా, ఆర్.టి.సి. ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు. 4మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు మరోసారి డిమాండ్ పెరిగిందని, నూతన బస్సులు మహిళా సంఘాల ద్వారా కోనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల దాదాపు 300 కోట్ల రూపాయలు ఆర్టిసికు మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు. డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.